వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 6, జనవరి 2025 16 పేజీలు




## కనువిందు చేస్తున్న 200ఏళ్ల నాటి మర్రివృక్షం



16లో.. పాతలింగాలలో ఉన్న పురాతన మర్రివృక్షం

# సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం





2 లో..

**వరంగల్ జిల్లా మోగిలిచర్ల లో రూ.8.40 కోట్లతో నిర్మించే మూడు 33/11 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి**

**ఇందిరమ్మ ఆత్మ భరోసా క్రింద త్వరలో భూమిలేని వ్యవసాయ కుటుంబాలు, కూలీలకు ప్రతి సంవత్సరం రూ. 12 వేలు**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

వరంగల్ బ్యూరో. ప్రభాత వార్త : అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకెళుతున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత తమదేనని అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా, మహానగర పాలక సంస్థ పరిధిలోని 15 వ డివిజన్ మోగిలిచర్ల లో 8 కోట్ల 40 లక్షల రూపాయలతో నిర్మించే మూడు 33/11 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్లకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, మురలినాయక్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి...




2 లో..

## మందుపాతర పేలి ఆదివాసీ యువకుడికి తీవ్రగాయాలు

**అటవీ ఉత్పత్తుల మీద ఆధారపడి జీవించే అమాయక ఆదివాసీల ప్రాణాలను బలిగొంటున్న మావోయిస్టులు**

**జిల్లా ఎస్ పి డా. శబరిష్ ఐపి ఎస్,**

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త : ఆదివారం మధ్యాహ్నం సుమారు 03:00 గంటలకు అటవీ ఉత్పత్తుల సేకరణక కోసం కర్రేగుట్ట అటవీ ప్రాంతంలోని చెలిమెల గ్రామంకి వెళ్తున్న వెంకటాపురం మండలం అంకన్నగూడెం గ్రామానికి చెందిన అమాయక ఆదివాసీ బొగ్గుల నవీన్, వయసు 32 సంవత్సరాలు, మావోయిస్టులు అమర్చిన మందుపాతర ప్రేలి తీవ్ర గాయలపాలు అయినాడు.



2లో

## తుది దశలో పర్యాటక అభివృద్ధి పనులు

**బమ్మెర, పాలకుర్తి, వల్మీడిలో జోరుగా పనులు**

**రూ.22కోట్లతో టూరిజం కారిడార్**

జనగామ బ్యూరో (పాలకుర్తి) జనవరి 5, ప్రభాతవార్త : జనగామ జిల్లాలోని పాలకుర్తికి తరతరాల చరిత్ర ఉంది... పోరుగడ్డతోపాటు కవులు, కళాకారులకు పుట్టినిల్లు ఈ నేల. నియోజకవర్గం కేంద్రంలో రూ.22కోట్లతో చేపట్టిన పర్యటకాభివృద్ధి పనులు తుది దశకు చేరాయి. ఇప్పటికే 90మేర పనులు పూర్తయ్యాయి. వల్మిడి, పాలకుర్తిలో పనులు వేగంగా పూర్తయినా బమ్మెరలో మాత్రం ఆగుతూ సాగుతున్నాయి.

# సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం





### మొదటిపేజీ తరువాయి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన పరకాల నియోజకవర్గ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ పరకాల శాసనసభ్యులు సీనియర్ శాసనసభ్యుడైనప్పటికీ నిత్యం తన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధుల ఉంటారని అన్నారు. సబ్ స్టేషన్ల ఏర్పాటు వల్ల ఈ ప్రాంత ప్రజలకు కరెంట్ కష్టాలు తీరి భవిష్యత్తులో నాణ్యమైన విద్యుత్తు అందుతుందన్నారు. స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కోరిన నిధులను తప్పకుండా మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిసస్తోందని అన్నారు.

గత ప్రభుత్వం పదేళ్ల పరిపాలించినప్పటికీ లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదని, అదనంగా 7 లక్షల కోట్ల పైబడి అప్పులు మోపిందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే ఆర్థికపరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నను ఇచ్చిన వాగ్దానాలను నిబద్ధతతో 22 వేల కోట్ల రూపాయల మేర 2 లక్షల లోపు రుణాలను నేరుగా రైతుల ఖాతాలో పంపించి మాఫీ చేయడం జరిగిందన్నారు. సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ కానీ వారి ఇంటింటికి సర్వే చేసి మిగిలిన వారికి కూడా రుణమాఫీ చేశామన్నారు. తాముగా గత ఏడాది గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించడంతోపాటు ప్రభుత్వ శాఖలలో 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. సంక్రాంతి నుండి ప్రతి ఎకరాకు రైతు భరోసా అందిస్తామన్నారు. భూమిలేని వ్యవసాయ కుటుంబాలు, కూలీలకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మ భరోసా క్రింద జనవరి 26 నుండి ప్రారంభిస్తామన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పాటుపడే ప్రభుత్వమని పాలకుల కోసం కాదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మహిళలను మహారాణులుగా చేస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని ప్రభుత్వం ప్రమాణం చేసిన అరగంటలోపే ఉచిత బస్సు రవాణా అమలు చేసి చూపించామని డిప్యూటీ సీఎం అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ చికిత్స పరిమితిని 10 లక్షలకు పెంచామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సబ్సిడీపై పంపిణీ చేస్తున్నామని, గత మార్చి నెల నుండి 200 యూనిట్ల వరకు గల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, వ్యవసాయదారులకు ఉచిత విద్యుత్, రైతు సబ్సిడీ, ఇన్సూరెన్స్, పంటకు కనీస మద్దతు ధర, సన్న బియ్యానికి క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల చొప్పున అంధించుటకు చర్యలు మొదలు పెట్టామన్నారు. కుల, మతాలకతీతంగా అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించుటకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ లను ఏర్పాటు చేయుటకు ఈ సంవత్సరం 5 వేల కోట్లు వెచ్చించినట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి తెలిపారు. పరకాల శాసన సభ్యులు రేవూరి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో సంవత్సరం లోపే పరకాల నియోజక వర్గ అభివృద్ధి కొరకు రూ 500 కోట్ల నిధులు మంజూరు చేసుకున్నామని అన్నారు. విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించుటకు నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను నిర్మించు కొంటున్నట్లు తెలిపారు. 100 కోట్ల రూపాయల వ్యయంతో రహదారులు నిర్మించుకుంటున్నామని,160 కోట్ల రూపాయల వ్యయంతో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో నాలా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు, టెక్స్టైల్ పార్క్ 863 మంది భూ నిర్వాసితులకు ఇటీవల ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. స్వయం సహాయక మహిళలలోఉపాధి అవకాశాలు పెంపొందించుటకు దామెర, సంగెం, యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరకాల మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కొరకు సుమారు 50 కోట్ల రూపాయల పంచనా తో ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. టెక్స్టైల్ పార్క్ లో మినీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి అవకాశాలను, డైయిరి అభివృద్ధి చేస్తామని అన్నారు. టియుఎఫ్ ఐడిసి కింద 19 కోట్ల రూపాయలు, సీవరేజ్ వాటర్ డ్రైన్ ఏర్పాటు కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ నెల చివరిలోగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి చేతుల అక్కంపేట రెవెన్యూ గ్రామ గెజిట్ను గ్రామస్తులకు అందజేశారు.

# మందుపాతర పేలి ఆదివాసీ యువకుడికి తీవ్ర గాయాలు







### మొదటిపేజీ తరువాయి

మావోయిస్టులు తమ ఉనికిని చాటుకోవడంలో బాగంగా సాధారణ ప్రజలను, యాత్రికలను, భక్తులను, అటవీ ఉత్పత్తుల సేకరణకి వెళ్లే ఆదివాసీలను సైతం టార్గెట్ చేస్తూ ప్రజలు నిత్యం నడిచే కాలి బాటల వెంబడి మందుపాతరలను అమర్చి వారి ప్రాణాలను బలిగొంట్టున్నారు. గత సంవత్సరము జూన్ నెలలో మావోయిస్టులు అమర్చిన మందుపాతరలు ప్రేలి ధైవ దర్శనం కోసం కర్రేగుట్ట మీద కి వెళ్లిన వెంకటాపురం మండలం చొక్కాల గ్రామానికి చెందిన డర్ర సునీత తీవ్ర గాయాలుపాలు కాగా, అదే నెలలో కొంగల అటవీ ప్రాంతంలో వంటచేరుకు కోసం వెళ్లిన వాజీడు మండలం, జగన్నాథపురం గ్రామానికి చెందిన ఇల్లందుల ఏసు మరణించినారు.కర్రేగుట్టలను గేర్రిల్లా బేస్ గా మార్చే ప్రయత్నంలో బాగంగా మావోయిస్టులు అమాయక ప్రజలను టార్గెట్ చేస్తు మందుపాతరలు అమర్చుతున్నారు.ఈ సందర్బంగా వెంకటాపురం, వాజీడు మండలలోని ప్రజలు అటవీలోకి వెళ్ళినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏమైనా అనుమానస్పదంగా మందుపాతరాలు కనిపిస్తే వెంటనే పోలీసుల కి సమాచారము ఇవ్వాలని ఎస్పీ శబరీష్ ఐపిఎస్ సూచించినారు.ప్రజలు ఎవరు బయపడవద్దని ములుగు ప్రజల రక్షణ కోసం ములుగు పోలీస్ నిరంతరం పనిచేస్తుందని, బాంబు డిస్పోసల్ తనిఖీ బృందాలతో నిరంతరంగా కర్రేగుట్ట అటవీ ప్రాంతంలో తనిఖీలు చేస్తున్నాయని అని తెలియజేసినారు. ఈలాంటి చట్టవ్యతిరేక పనులకి పాల్పడుతున్నా మావోయిస్టులకి ప్రజలు ఎవరు సహకరించవద్దు అని తెలియజేసినారు.ఇటువంటి అమాయక ఆదివాసీల మీద జరుగుతున్న దాడులు పునరావృతం కాకుండా ప్రజా సంఘాలు ఈ సంఘటన పై స్పందించాలని ఎస్పీ కోరినారు.

# తుది దశలో పర్యాటక అభివృద్ధి పనులు

### ఆగుతూ.. సాగుతూ.. పనులు ముందుకు..:

బమ్మెరలో పోతన కవి చారిత్రక బావి, సమాధిని పూర్తిస్థాయిలో బాగు చేయగ.. ఆడిటోరియం, అక్షరాభ్యాస కేంద్రం, విడిది, స్మారకకేంద్రాల పనులు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. మహాకవి ప్రత్యేక విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమహేంద్రవరంలో తయారు చేస్తున్నారు. ప్రముఖ శిల్పి వడియార్ రాజ్‌కుమార్ అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ కాంస్యవిగ్రహాన్ని రెండున్నర కోట్ల రూపాయలతో రూపొందిస్తున్నారు. మరో నెలరోజుల్లో ఏర్పాటు చేసే దిశగా అధికారులు, పాలకులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే మామిడాలయశస్వినిరెడ్డి, కలెక్టర్ రిజ్వాన్‌బాష అభివృద్ధి కమిటీ సభ్యులతో పలుమార్లు సమావేశాన్ని నిర్వహించి వేగంగా పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. 2017లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా బమ్మెరకు వచ్చి అభివృద్ధి నిధులు ప్రకటించారు. తదనంతరం పనులు ముందుకు సాగాయి.

### పర్యాటక అభివృద్ధి కారిడార్ ఇలా..:

ఇప్పటికే వలిమిడి గుట్టపై నూతన రామాలయం పూర్తయింది. ఏడాదిక్రితం అప్పటి పాలకులు, అధికారులు లాంఛనంగా ప్రారంభించి నాలుగు రోజులపాటు ఉత్సవాలు కూడా నిర్వహించారు. పాలకుర్తిలో సోమేశ్వరాలయ అభివృద్ధి, శీతల కళ్యాణమండపం, పాలకుర్తి సోమనాథుని స్మారక కేంద్రాలను సుందరంగా తీర్చిదిద్దారు. 13 అడుగుల రాతి విగ్రహాన్ని సైతం స్థూపంఅంచున స్మారక కేంద్రంలో ఏర్పాటు చేశారు. దీంతో పాలకుర్తికి కొత్త శోభరాగ, పర్యాటకుల సంఖ్య కూడా పెరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో నలుమూల నుంచి పర్యాటకులు, భక్తులు, సాహితీవేత్తలు తరచూ సందర్శిస్తున్నారు. ఈప్రాంత చరిత్రతోపాటు మహాకవుల పేర్లను తలుచుకుంటూ ప్రశంసిస్తున్నారు. చారిత్రక ప్రాంత అభివృద్ధిని మరువలేమంటూ వారు కొనియాడుతున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి కవులు కళాకారులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు సైతం సందర్శనకు వస్తున్నారు.

### -ఎంతో గర్వించదగ్గ విషయం..: డివిఆర్ శర్మ (సోమేశ్వరాలయ అర్చకులు)



పాలకుర్తి పరిసరాల్లో చారిత్రక ప్రాంతాలను అభివృద్ధిచేయడం ఎంతో గర్వించదగ్గ విషయం. గతంతో పోలిస్తే ఆలయంతోపాటు చారిత్రక ప్రాంతాల సందర్శనకు పర్యాటకులు, భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగింది. సోమేశ్వరాలయానికి నిత్యం వేలసంఖ్యలో భక్తులు వస్తున్నారు. ఈప్రాంత చరిత్రను తెలుసుకోవడానికి ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చిన భక్తులు ఆరాటపడుతుంటారు. సోమేశ్వరాలయంలో అర్చకుడిగా పనిచేయడం నిజంగా గర్విస్తున్నా.





# అన్నికులాలకు ప్రాధాన్యత

### మణుగూరు పెరిక పురగిరి క్షత్రియసంఘం

### ఆత్మీయసమ్మేళనంలో ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 05**

రాష్ట్రప్రభుత్వం అన్ని కులాలకు ప్రాధాన్యతనిస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు అర్బన్‌పార్కులో మండల పెరిక పురగిరి క్షత్రియసంఘం ఆత్మీయసమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మీఅందరి ఆశీస్సుల వలన భారీమెజార్టీతో పినపాక ఎమ్మెల్యేగా గెలుపొందానని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతిఒక్కటి అమలుచేస్తామని అన్నారు. నిరుపేదలకు రాష్ట్రప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తానన్నారు. ఇంత ఘనంగా ఆత్మీయసమ్మేళ కార్యక్రమాన్ని నిర్వహించుకున్న పెరిక సంఘం కుటుంబసభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గోపాలకృష్ణ, డాక్టర్ మధుసూదన్‌రావు, డాక్టర్ బుడగం రామకృష్ణ, డాక్టర్ వీరశేఖర్, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీర్లు అమ్మడంలేదంటూ కనకదుర్గ వైన్‌షాపు ఎదుట ఆందోళన

**-మద్యాన్ని బెల్టుషాపులకు విక్రయిస్తున్నారంటూ ఆరోపణ**



*బయ్యారం,జనవరి5,ప్రభాతవార్త:*
బీర్లు ఉన్నా ప్రజలకు విక్రయించడం లేదంటూ మద్యం ప్రియులు ఆందోళన చేపట్టిన సంఘటన ఆదివారం మండలంలోని జగ్గుతండాలోని కనకదుర్గా వైన్స్ షాపు ఎదుట చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మద్యం ప్రియులు ఆదివారం మద్యం కొనుగోలుకు రాగా లైట్ బీర్లు లేవంటూ సిబ్బంది చెప్పడంతో మద్యం ప్రియులకు, సిబ్బంది మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. దీంతో మద్యం ప్రియులు కనకదుర్గ వైన్‌షాపు షెట్టర్ కిందకి వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మద్యం ప్రియులు గోడౌన్‌కు వెళ్లి చూడగా అన్ని రకాల మద్యం బాటిళ్లు అందులో ఉండడంతో వారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైన్‌షాపుల్లో అన్ని రకాల మద్యం నిల్వ ఉంచకుండా వారి వారి గోడౌన్‌లో స్టాక్ ఉంచుకొని బెల్టుషాపులకు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. మద్యం బాటిళ్లకు స్టిక్కర్లు వేసి వైన్‌షాపుల యాజమాన్యం సిండికెట్ అయి బెల్టుషాపులకు అధిక ధరలకు ఆటోలలో తరలిస్తున్నారని ఆరోపించారు. మద్యం ప్రియులు పరోక్షంగా బెల్టుషాపులకు వెళ్లి జెబులు ఖాళీ చేసుకునేలా వైన్‌షాపుల యజమాన్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబ్కారిశాఖ వారు వైన్‌షాపులపై దృష్టి పెట్టి మద్యాన్ని బెల్టుషాపులకు తరలించకుండా షాపులో అందుబాటులో ఉండే విధంగా చొరవ తీసుకోవాలని, దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై అబ్కారి శాఖ సిఐ చిరంజీవిని వివరణ కోరగా వారు స్పందించలేదు.

## ఎమ్మెల్యేకు భగవద్గీత అందించిన రామరాజు

*మహబూబాబాద్ టౌన్,జనవరి5,ప్రభాతవార్త:*



కర్తవ్య బోధనాస్త్రం భగవద్గీత అని కాంగ్రెస్ పార్టీ నాయకులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌కు భగవద్గీతను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మురళినాయక్ చేస్తున్న నియోజకవర్గానికి చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని కొంతమంది ప్రతిపక్ష నాయకులకు నిద్రపట్టడం లేదన్నారు. ఈ నూతన సంవత్సరంలోనైనా మురళినాయక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసిఫ్, మల్లేష్, శ్యామ్‌రావు, సాయికిరణ్, హన్మంతు, కుమారస్వామి, ఉప్పలయ్య ,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హామిలు అమలు చేయాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి5,ప్రభాతవార్త:*



గత ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మున్సిపాలిటి ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మున్సిపాలిటి పరిధిలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 7న స్థానిక మున్సిపాలిటి కార్యాలయం ఎదుట మహాధర్నా చేపట్టామని ఈ ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటిలోని 36వార్డుల్లో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించామని అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే సమస్యలన్నింటని పరిష్కరించాలన్నారు. ఆరు గ్యారెంటిలు క్షేత్రస్థాయిలో అమలు జరుగడం లేదని ప్రభుత్వం చొరవ తీసుకొని బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. అన్వేష్, ఉమారాణి, అనూష, గోపిచంద్, శ్రావణి, నీల, బేబి తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ మెడల్ అందుకున్న యువనిత్ రెడ్డి

*మరిపెడ,జనవరి5,ప్రభాతవార్త:*
మరిపెడ మున్సిపాలిటి కేంద్రానికి చెందిన ఆర్.ఎస్ ప్లాజా బుక్స్ డిస్టిబ్యూటర్ రేసు సునిత-సత్తిరెడ్డిల దంపతుల పెద్ద కుమారుడు రేసు యువనిత్ రెడ్డి ఖమ్మం జిల్లాలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో 8వ తరగతి చదువుకుంటూ క్రీడల్లో రాణిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 4వ తేదిన హైద్రాబాద్‌లో జరిగిన కరాటే పోటీల్లో గెలుపొంది సిల్వర్ మెడల్ సాదించాడు. దీంతో మున్సిపాలిటి ప్రజలతో పాటు, బంధుమిత్రులు, పాఠశాల బృందం అభినందనలు తెలిపారు.

## ఎస్టీ హాస్టల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*బయ్యారం,జనవరి5,ప్రభాతవార్త:*



బయ్యారం ప్రభుత్వ గిరిజన బాలుర వసతిగృహంలో 1999-2008మధ్య చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంలో మునిగితేలారు. ఈ సందర్భంగా వార్డెన్ మాట్లాడుతూ మమ్మల్ని గుర్తించుకొని ఈ రోజు సన్మానించడం చాలా సంతోషం కలిగించిందన్నారు. అనంతరం హాస్టల్ వార్డెన్ సీతారాములు, వాచ్‌మెన్, వంట కుక్‌లు కోటయ్య, సురేష్, లింగన్న, లక్ష్మిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆంగోతు రాంబాబు, రమేష్, రవీందర్, రవిరాజ్, సీతారాం, రవి, హచ్చు, సుధాకర్, కోటేశ్వరరావు, మంగిలాల్, భాస్కర్, శ్రీను, వీరన్న, లాల్‌సింగ్, మహేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

*మహబూబాబాద్ టౌన్,జనవరి5,ప్రభాతవార్త:*



తమ సమస్యలను పరిష్కరించాలని నిరవదిక సమ్మె చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని డాక్టర్ రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం వారి సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మాట ఇచ్చి తప్పడం వలన విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వారిని వెంటనే రెగ్యులర్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న, కేజీబివి ప్రత్యేక అధికారులు సరస్వతి, నీలిమ, స్రవంతి, వివిధ విభాగాల ఉద్యోగులు భాస్కరరావు, గణేష్, నారాయణ, నవీన్, రాజశ్రీ, రమేష్, రవి, విజయలక్ష్మి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడలో ముసుగు దొంగ హల్‌చల్

*మరిపెడ,జనవరి5,ప్రభాతవార్త:*
మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో 365జాతీయ ప్రధాన రహదారిపై ఉన్న హరి సూపర్ మార్కెట్‌లో శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని ముసుగు దొంగలు చోరికి పాల్పడ్డారు. షాపు యజమాని జంగాల నర్సింహారావు తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజు మాదిరిగానే షెట్టర్‌కు తాళం వేసి ఇంట్లో పడుకున్నామని ఉదయం చూడగా షెట్టర్ పైకి లేపి ఉందని దీంతో షాపును పరిశీలించగా రూ.30వేల నగదు అపహరించినట్లు వారు తెలిపారు. అతని పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## టిపిసిసి చీఫ్‌ను కలసిన రావూరి రాంచంద్రయ్య

*బయ్యారం,జనవరి5,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇల్లందు ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు రావూరి రామచంద్రయ్య ఆదివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మండలపార్టీ నాయకులు ఉన్నారు.

## 11నుండి 17వరకు టెక్నికల్ కోర్స్ సర్టిఫికెట్ పరీక్షలు

*మహబూబాబాద్,రూరల్,జనవరి5,ప్రభాతవార్త:*
ఈ నెల 11 నుండి 17వరకు జిల్లాకేంద్రంలో టెక్నికల్ కోర్స్ సర్టిఫికెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక బాలికల పాఠశాల గుమ్ముదూరు నందు మూడు సెంటర్లలో డ్రాయింగ్ లోయర్ అండ్ హయ్యర్, టైలరింగ్ ఎంబ్రాయిడింగ్‌లో లోయర్ అండ్ హయ్యర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావాలని, పూర్తి వివరాలకు ఎసిజిఈ మందుల శ్రీరాములు సెల్:9849761012నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ముఖ్యమంత్రి మాటలు నమ్మొద్దు

**-బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్**

*మరిపెడ,జనవరి5,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలోని సుమారు 70లక్షల మంది రైతులకు రైతుభరోసా కింద రూ.15వేలు ఇస్తామని చెప్పి నేడు రూ.12వేలు మాత్రమే ఇస్తానని రైతులను నిలువునా మోసం చేశారని ముఖ్యమంత్రి మాటలు నొమ్మొద్దని బిఆర్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ వాంకుడోతు అశోక్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ వరంగల్ పట్టణంలో ప్రజలకు ఇచ్చిన మాట తప్పారన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నైతిక విలువ ఉంటే వెంటనే రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని పోలీస్‌స్టేషన్‌లలో రైతులతో కలసి ముఖ్యమంత్రిపై చీటింగ్ పెట్టాలని పార్టీ నాయకులను కోరారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బయ్యారం వీరన్నకు అరుదైన గౌరవం

**-ఉత్తమ యూట్యూబ్ నటుడిగా పురస్కారం**

*బయ్యారం,జనవరి5,ప్రభాతవార్త:*



నిత్యం సామాజిక స్పృహతో ఎంటర్‌టైన్ మెంట్ చేస్తూ పాటలు రాస్తూ పలు కళా వేదికల్లో ప్రదర్శించే వారు. వినూత్నంగా షాట్‌ఫిలిమ్స్ ద్వారా యూట్యూబ్‌లో ఉత్తమ నటుడిగా పరిచయం అయి లక్షలాది మంది వ్యూస్‌తో పేరు సంపాదించాడు. తాను స్థాపించిన బయ్యారం వీరన్న క్రియేషన్స్ ద్వారా చేస్తున్న నటకు ఉత్తమ నటుడిగా అవార్డు వరించింది. ఈ మేరకు ఆదివారం కరింనగర్‌లో హైద్రాబాద్‌కు చెందిన ప్రముఖ సంస్థ ఈ అవార్డును అందజేసి శాలువాతో సత్కరించారు.




## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జరిమానా

### రెండు రోజులు జైలు శిక్ష

కాటారం, జనవరి 5, ప్రభాతవార్త

కాటారం పోలీస్ వారు వెహికల్ చెకింగ్ చేస్తుండగా మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి మహాదేవపూర్ మండలం బెగులూర్ గ్రామానికి చెందిన కె.వెంకయ్య అనునతడు దొరకగా అతనిని శనివారం భుపాలపల్లి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా మేజిస్ట్రేట్ అతనికి రూ.1,000/ జరిమానా మరియు 2 రోజుల జైలు శిక్ష విధించిన్నట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. వెంకయ్యను పరకాల సబ్‌జైలు కు తరలించి నట్లు తెలిపారు. కాటారం ఎస్సై మ్యాక అభినవ్ మాట్లాడుతూ.. లైసెన్స్, హేల్మట్, నెంబర్ ప్లేట్, ఇతర పత్రాలు లేకుండా ట్రాఫిక్ నిబందనలకు వ్యతిరేకంగా వాహనాలు నడిపిన లేదా అధిక వేగంతో గాని, మద్యం సేవించి గాని వాహనాలు నడిపె వ్యక్తులపై చట్ట రీత్యా కటిన చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

మహాముత్తారం, జనవరి 5, ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం పటేల్ ఐ కేర్ మంథని వ్యవస్థాపకులు. ఆప్తాల్మిక్ ఆఫీసర్ బుద్దార్థి సతీష్ కుమార్, రంజిత్ పటేల్ సహకారంతో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మహా ముత్తారం మండలోని స్తంభంపల్లి గ్రామాలలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కంటిలో శుక్లాలు, తెరిజియం, కంటిలో రెటీనాతో బాధపడుతున్న వారిని ఉచితంగా ఆపరేషన్ చేయబడునని తెలిపారు. వీరికి బిపి మరియు రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించిన్నట్లు తెలిపారు. కంటి ఆపరేషన్స్ ఉన్న పేషెంట్స్ కి ఉచిత రవాణా మరియు భోజనం సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ అనూష, రవళి యువత మరియు రాజేందర్, కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు.

## పత్తి రైతులను నిండా ముంచుతున్న దళారులు

### భారత ఐక్య యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు

కాటారం, జనవరి 5, ప్రభాతవార్త



ఆరుగాలం కష్టపడి పనిచేసి గిట్టు బాటు ధరలు లభించక పత్తి పండిస్తే కాటన్ కార్పొరేషన్ అఫ్ ఇండియా సీసీఐ కొనుగోలు కేంద్రాలు లేక గ్రామాలలోనే మద్య దళారులకు పత్తి పంటను రూ.5800 నుండి రూ.6500 క్వింటాల్ కు రైతులు అమ్ముకుంటున్నారని అక్కల బాపు అన్నారు. కేంద్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు కేంద్రం నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేస్తే రైతుకు కొంత మేలు జరిగేదని కానీ కేంద్ర ప్రభుత్వం రైతులకు 3 వ్యతిరేక చట్టాలు తెచ్చి స్వేచ్ఛా మార్కెట్ పేరిట పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు పెద్ద పీట వేసి మద్య దళారులను పెట్టీ తమకు నచ్చినట్లుగా తక్కువ ధరలకు రైతుల పత్తి పంటలను కొనుగోలు చేస్తున్నాయని అన్నారు. జయశంకర్ జిల్లా కాటారం మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో అక్రమ పద్ధతుల లో పత్తినీ కొనుగోలు చేసే వారిని చూడటం వారి వాహనాలను అపడం జరిగిందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా మార్కెట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినందు వల్ల అక్రమ వ్యాపారులకు అడ్డులేకుండా పోయిందన్నారు. ఈ అక్రమ పత్తి వ్యపారానికి అడ్డుకట్ట వేసి సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధరలు కల్పించాలని భారత ఐక్య యువజన సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. లేని పక్షంలో రైతులకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నట్లు ప్రకటించారు. తుడుందెబ్బ నాయకుడు దయ్యం పోచయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సరుకుల అందజేత

కాటారం, జనవరి 5, ప్రభాతవార్త



కాటారం మండలంలోని జాదరావుపేట గ్రామపంచాయతీలో ఆదివాసి నాయకపోడు యువత ఆధ్వర్యంలో పిట్టల లస్మక్క కుటుంబానికి బండం రాకేశ్ రెడ్డి ప్రోత్సాహంతో ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గుంటి రాహుల్ మాట్లాడుతూ.. వారి ఆర్థిక స్థితిగతుల దృష్ట్యా ప్రభుత్వం ఆదుకోవాలని, ఇల్లు శిథిలావస్థకు చేరడంతో ఇందిరమ్మ ఇల్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. సేవా సంఘం బాధ్యులు కోట అశోక్, గుంటి రాహుల్, చింతకుంట్ల శ్రీశైలం, కోట క్రిష్ణాకర్, కోట దేవేందర్, భీముని రాకేష్, పిట్టల లక్ష్మీ, స్వామి, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## మంత్రిని విమర్శించే స్థాయి కేదారి గీతకు లేదు

మహాదేవపూర్ , జనవరి 5, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబును విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కేదారి గీతకు లేదని కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల ఉపాధ్యక్షులు కోట సమ్మయ్య అన్నారు. రాష్ట్రమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును విమర్శించే హక్కు గీతబాయికి లేదని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కోట సమ్మయ్య ఆదివారం ఆరోపించారు. ప్రస్తుతమున్న ఇసుక క్వారీలా కాంట్రాక్టర్లు అందరూ కూడా బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వాళ్లే అయినా కూడా మంత్రి ఎవరిని ఇబ్బంది పెట్టకుండా ఉంటున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ వాళ్ళను విమర్శించావు నేడు బిఆర్ఎస్ పార్టీ లో ఉండి కాంగ్రెస్ పార్టీ వాళ్ళను విమర్శిస్తున్నావని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళను విమర్శించిన అంత మాత్రాన సెలబ్రెటీ కాలేవని, మిమ్మల్ని ఎవరైతే ప్రోత్సహిస్తున్నారో వాళ్లు ఎన్నటికీ సెలబ్రిటీ కాలేరని ఆరోపించారు. మాటలను నిన్ను చుస్తే మతిస్థిమితం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ వాళ్ళను ఎట్లా పడితే అట్లా మాట్లాడితే చూస్తూ ఊరుకోరని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అయిత తిరుప తిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య లు ఉన్నారు.

## మాంజా దారాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎస్సై శ్రావణ్ కుమార్.

చిట్యాల, జనవరి 5 ప్రభాతవార్త:



ప్రాణాంతకమైన చైనా వస్తువులు మాంజ దారాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో ని షాపులను తమ సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని షాపులలో లభించిన మంజ దారాలను ధ్వంసం చేశారు. ఈ



సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సంక్రాంతి పండగ నేపథ్యంలో పిల్లలు పతంగులు ఎగురవేస్తారని గుర్తు చేశారు. పతంగులకు మంజా దారాలను వాడితే ప్రమాదంలో చిక్కుకుంటారని పేర్కొన్నారు. కొన్ని ప్రదేశాలలో ఇటీవల చైనా మాంజా దారాలను ఉపయోగించి గొంతులు తెగిపోయిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. వ్యాపారస్తులు ఇలాంటి ప్రమాదకర చైనా దారాలను విక్రయించరాదని హెచ్చరించారు. దొంగ చాటుగా విక్రయిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## ప్రజలు అధైర్య పడొద్దు... అండగా ఉంటా

### ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటా

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

భూపాలపల్లి, జనవరి 05, ప్రభాతవార్త



భూపాలపల్లి ప్రజలు అధైర్య పడొద్దు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు టీ 2 క్వార్టర్సు, 24 వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో సింగరేణి కార్మికులను, ప్రజలను, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను, కలుస్తూ, పలకరిస్తూ వారి కష్ట సుఖాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ టీ 2 క్వార్టర్స్ లోని సింగరేణి కార్మికులను కలుస్తూ, కార్మిక సోదరుల సమస్యలను తెలుసుకునేందుకు, బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు వార్డుల పర్యటన చేపట్టడం జరిగిందన్నారు. మహా నాయకుడు కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు సింగరేణి కార్మికులకు మొట్ట మొదటిసారిగా వారసత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రయత్నంలో కోర్టులు అడ్డం వచ్చిన మెడికల్ అన్ఫిట్ కింద దాదాపు 15 నుండి 20 వేల మంది సింగరేణి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చాడన్నారు. సింగరేణి యువ కార్మికులు కేసిఆర్ వల్లే తాము ఉద్యోగాలు చేస్తున్నామని తనతో చెప్తున్నారన్నారు. మొన్న జరిగిన కార్మిక సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ పోటీ చేయకూడదని అనుకున్నపుడు చాలా మంది అటు ఇటు పోయారు. దాంతో టీబీజీకేఎస్ ఓడిందని, మళ్ళీ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘాన్ని బలోపేతం చేసే దిశగా అహర్నిశలు పనిచేస్తున్నామన్నారు. ఈ రోజు ప్రజల్లో కేసిఆర్ లేని లోటు స్పష్టంగా కన్పిస్తుందన్నారు. కేసిఆర్ హయంలో జనరంజకమైన పాలన జరిగిందని, ఎన్నికల హామీలను అమలు చేయడంలో, ముఖ్యంగా ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడంతో పార్టీని బలహీనపరిచేందుకు చేసే కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. తాను శాసన సభ్యుడిగా ఒక్క విజన్ తో ఒక్క మార్క్ చూపిస్తూ అభివృద్ధి చేయడం జరిగిందని, నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలను తీర్చానన్నారు. ప్రజలు ఎవరు అధైర్య పడద్దని... అండగా ఎల్లప్పుడూ నేను ప్రజల పక్షాన పోరాడటానికి ప్రతి ఆదివారం పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యలను తీర్చే దిశగా ప్రభుత్వంపై పోరాడటానికి పనిచేస్తూ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3 వార్డుల్లో పర్యటిస్తారని హామీ ఇచ్చారు. ఆదివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో పలువురు చేరారు. భూపాలపల్లి మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు, టిఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్, టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కొత్త హరిబాబు మేకల రజిత ఎడ్ల మోనిక, టీబీజీకేస్ బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, , బీఆర్ఎస్ పార్టీ నాయకులు బండారి రవి, గడ్డం కుమార్ రెడ్డి, ఎండి కరీం, సింగనవేని చిరంజీవి, కరాటే శ్రీనివాస్, కృష్ణమూర్తి, అశోక్,, యూత్ నాయకులు శ్రీకాంత్ పటేల్,, తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

చిట్యాల, జనవరి 5 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్ లో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళ నాన్ని నిర్వహించారు. గత 15 ఏళ్లుగా వివిధ హోదాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు పాఠశాలలో కలుసుకొని, తమ అనుభవాలను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 201011 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఐఐటీ తరగతుల నిర్వహణ కోసం డిజి టీవీని ఈ సందర్భంగా పాఠశాలకు బహుకరించినట్లు కరస్పాండెంట్ ఎండి రాజ్ మహమ్మద్ తెలిపారు. పూర్వ విద్యార్థులు ముప్పిడోజు కావ్య, మానస, దొడ్డి దేవేందర్, బుర్ర పవన్ కుమార్, ప్రశాంత్, తిరుపతి, ప్రవీణ్, సాయి తేజ్, మానస, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

# యువకుడి మృతికి కారణం ఏఈ నిర్లక్ష్యమేనని బాధితుల ఆందోళన

### -న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యుల ఆందోళన

*పర్వతగిరి, జనవరి 5, ప్రభాతవార్త*

యువకుడి మృతికి విద్యుత్ ఏఈ నిర్లక్ష్యమేనని బాధిత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఏనుగల్ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రమాదానికి గురై చనిపోయిన మాసాని దిలీప్(20) అనే యువకుడి కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. మండలంలోని ఏనుగల్ గ్రామంలో 11కేవీ విద్యుత్ తీగ క్రిందికి వంగి వ్రేలాడడం వలన విద్యుత్ ప్రమాదానికి గురై యువకుడు మృతిచెందడం జరిగిందని, ప్రమాదానికి కారకుడైన ఏఈని వెంటనే సస్పెండ్ చేసి, వారి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం 50లక్షల నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక



చెన్నకేశవులు, వివిధ దళిత సంఘాల రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# జనవరి 9న డిమాండ్స్ డేను జయప్రదం చేయండి

*గంగారం జనవరి 05(ప్రభాతవార్త*

దేశవ్యాప్తంగా రైతాంగం ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జనవరి 9న డిమాండ్స్ డే ను జయప్రదం చేయాలని అ ఖిలభారత యునైటెడ్ రైతు సంఘం ఏఐయు కె ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రభాకర్ అన్నారు. రైతు సంఘం ఆలిండియా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గంగారం మండలం పందెం, కొడిసెలమిట్ట గ్రామాలలో ఆదివారం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ రైతు పంట కు గిట్టుబాటు ధర చట్టం చేయడంలో విఫలమైనాడని, 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసి గిరిజన ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని అటవి ఉత్పత్తులపై సంపదలపై సామ్రాజ్యవాదం ఆధిపత్య ఏజెన్సీ ప్రాంత ప్రజల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని దేశవ్యాప్తంగా సాగు భూములకు రైతు భరోసా ఇవ్వాలని, సమగ్ర రుణమాఫీని అమలు చేయాలని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులు 200 రోజులు నిర్వహిస్తూ రోజుకు ఆరువందల వేతనం అందించాలి



,2006 అటవీ హక్కుల చట్టం సమగ్రంగా అమలు చేస్తూ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని 9న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు ఈక బిక్షం, జోగ రాములు కుర్సం రంగయ్య పుల్సం నాగేశ్వరావు, పూనెం అశోక్, కుర్సం సురేష్ పావయ్య,కృష్ణ,శ్రీను వసంతరావు, సతీష్, అనిల్ చందు, శ్రీకాంత్,అశోక్,హేమలత రమ తదితరులు పాల్గొన్నారు

## భాధిత కుటుంబాలకు కాంగ్రెస్‌పార్టీ అండ

*గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త*

భాధిత కుటుంబాలకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. భాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. గ్రామానికి చెందిన అలువాల రాంబాబు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా అతని కుటుంబానికి సాయమందించే క్రమంలో కూతురు కృప పేరున రూ.25వేలకు ఫిక్స్‌డ్‌డిపాజిట్ చేసిన పత్రాలను అందజేసారు. అదేవిధంగా ఇటీవల ఇదే గ్రామానికి చెందిన బొడ్డు లింగయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కూడా పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు వారికి బియ్యంతో పాటు రూ.5వేలు ఆర్థికసాయమందించారు. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్న ప్రతి కుటుంబానికి పార్టీ



అండగా ఉండి పూర్తి సహాయసహకారాలు అందిస్తుందన్నారు. రాంబాబు కూతురు కృప చదువుకోవడానికి కూడా అవసరమైన సహకారం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూనెం యాకయ్య, పార్టీ నాయకులు సారయ్య, మధు, వెంకన్న, రామన్న, శ్రీనివాస్, సుమన్, కీర్యా, యాకచారి, కుమారస్వామి, శ్రీనివాస్, వీరన్న, శ్రీను, అలీ, హరికృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# హామీల అమలుకు కమీషన్‌ను ఏర్పాటు చేయాలి

*కేసముద్రం, జనవరి 5, ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం ఒక కమీషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి డిమాండ్ చేసారు. కేసముద్రంలోని వ్యవసాయమార్కెట్ ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, గుర్తింపు కార్డులు జారీ చేసి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. తెగబడి కొట్లాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కెసిఆర్ ప్రభుత్వం కళాకారుల పేరుతో కొద్ది మందికి మాత్రమే ఉద్యోగాలిచ్చిందని, ఉద్యమంలో పాల్గొనని వారిని అధికారంలోకి తీసుకొని అందలాలు ఎక్కించారని ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేసిన వారిని పోరాట యోధులుగా నేటికీ గుర్తించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన లబ్ధిని చేకూర్చేందుకు ఒక కమిటీని వేయాలన్నారు. గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ఇంటి స్థలాన్ని ఇచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని, ఉద్యమంలో నష్టపోయిన వారికి, కళాకారులకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేసారు. ఉద్యమకారుల కొరకు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో వేదిక కన్వీనర్ సోమ రామ్మూర్తి, భారత్‌బచావో సభ్యులు జైసింగ్‌రాథోడ్, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గడ్డం సదానందం, గుగులోతు దస్రునాయక్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు చాగంటి కిషన్, వర్కింగ్ ప్రసిడెంట్ మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, తాజామాజీ సర్పంచ్ భట్టు శ్రీనివాస్, శ్రీరామోజు మహేశ్వరచారి, జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, మురళి, అంకూస్, మధుకర్, యాకన్న, వీరన్న, బాలుమోహన్, నర్సింహారెడ్డి, వెంకటయ్య, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.






## భవన నిర్మాణ కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ అందజేయాలి

*కేసముద్రం రూరల్,జనవరి5,ప్రభాతవార్త:*



భవన నిర్మాణ కార్మికులకు రావాల్సిన బెనిపిట్స్‌ను తక్షణమే అందజేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కల్వల గ్రామంలో చెక్కల కట్టయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని తక్షణమే ప్రత్యేక కోటా కింద అర్హులైన కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. బిఆర్ఎస్ హయాంలో అసెంబ్లీలో ప్రవేపెట్టిన లక్ష బైకలను వెంటనే అందజేయాలన్నారు. 60సంవత్సరాలు నిండిన కార్మికులకు రూ.10వేల పెన్షన్ అందజేయాలని, సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను కార్మికుల వ్యక్తిగత రుణాల కింద ఇవ్వాలని, కార్మికశాఖ కార్యాలయంలో సరైన సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నామని తక్షణమే జిల్లాలో కార్మికులతో కలపి అడ్వైజరి కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎన్నుకున్న నూతన కమిటీలో అధ్యక్షులుగా చెక్కల కట్టయ్య, ఉపాధ్యక్షులుగా లింగాల వెంకన్న, కార్యదర్శిగా ఎం.డి పాషా, కోశాధికారిగా మల్లేషం, సహాయ కార్యదర్శిగా రాజు, కార్యవర్గ సభ్యులుగా బద్రి, రవి, వెంకన్న, సురేందర్, బిచ్చులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, ముప్ప రవి, శ్రీనివాస్, మల్లయ్య, వెంకన్న, వెంకటస్వామి, సుధాకర్, రాజు, రైలిష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన చల్లూరు వాసులు

*రాజాపేట, జనవరి 5 ప్రభాతవార్త.*

.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను ఆదివారం చల్లూర్ వాసులు కలిశారు. గత కొన్ని సం వత్స రా లుగా చల్లూరు గ్రామంలో ,రెండు అంగన్వాడీ సెంటర్లు ఉండగా గత కొన్ని సంవత్సరాల నుండి ప్రవేటు భవనాల్లో కిరాయికి నిర్వ హిస్తున్నారు పిల్లలకు గ్రౌండ్ లేక బాత్రూమ్స్ లేక ఇబ్బంది పడుతున్నారని, రెండు సెంటర్లకు గాను ఒక సెంటర్ ..ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న .. ఇస్తానని మాట ఇవ్వడంతో రెండవ సెంటర్ తీన్మార్ మల్లన్న వారి నిధులలో మొదటగా ఒక భవనం ఇస్తానని హామీ ఇచ్చారన్నారు . ఈ కార్యక్రమంలో బొంత సుధాకర్ ఓబీసీ సెల్ రాజపేట మండల అధ్యక్షులు , గంగు భవనంద్ రెడ్డి ,గడమల యాదేందర్ , మీస కరుణాకర్ ,నంగునూరు నరేష్ గౌడ్, చాడా బంగారి తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో ఘనంగాపూర్వ విద్యార్థుల సమ్మేళనం

### ఉత్సాహంగా గడిపిన 1999 2000 ఎస్ఎస్సి బ్యాచ్

*రాజాపేట, జనవరి 5 ప్రభాతవార్త*

రాజపేట ఉన్నత పాఠశాల 1999 2000 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. రాజపేటలోని చలిమిడి ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు దాదాపు పూర్తిస్థాయిలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. మొదటగా చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మచే గురువులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. విద్యార్థులు పూలు చల్లుకుంటూ వేదికపైకి ఆహ్వానించారు. విద్యార్థులు గురువులు ఉపన్యాసాలు కొనసాగాయి. సామూహికంగా భోజనాలు చేశారు. గురువులను పూలమాలలు, మెమొంటో, పుష్పగుచ్ఛం, చేనేత శాలువాలతో సత్కరించి మరోసారి ఆశీర్వాదం పొందారు.

# సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కత్తెరపల్లి భాస్కర్

**ములుగు, జనవరి 5, ప్రభాతవార్త :** ములుగు గ్రామపంచాయతీని ములుగు మున్సిపాలిటీగా మారుస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపినందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు పంచాయతీరాజ్ శాఖ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క గారికి మరియు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారికి ములుగు ప్రజల పక్షాన ములుగు జిల్లా అధికార ప్రతినిధి కత్తర పెల్లి భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు. ములుగు ప్రజల సుదీర్ఘ స్వప్నం ఫలించింది నూతన మున్సిపాలిటీగా ములుగు అవతరించబోతుంది. ఇప్పటివరకు గ్రామ పంచాయతీగా ఉన్న ములుగును మున్సిపాలిటీగా మారుస్తూ శనివారం నాడు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2 మూడు రోజులలో అధికారిక ప్రక్రియ పూర్తికాగానే ములుగు మున్సిపాలిటీగా అవతరించనున్నది అప్పటి ప్రభుత్వం ములుగును మున్సిపాలిటీగా ఏర్పాటు చేసేందుకు చిత్తశుద్ధిగా పనిచేయలేదు. దీంతో గత రెండు సంవత్సరాలుగా ఈ అంశం పెండింగ్ లోనే ఉండిపోయింది దీంతో స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్క ములుగును మున్సిపాలిటీగా మార్చేందుకు



కృషి చేశారు. రాష్ట్ర గవర్నర్ రాష్ట్రపతిని కలిసి బిల్లుకు ఆమోదం తెలుపాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పాస్ చేసిన బిల్లులో పలు లోపాలు ఉండడంతో గవర్నర్ ములుగును మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ పాత బిల్లును రీ కాల్ చేస్తూ క్యాబినెట్ శనివారం నాడు ఆమోదం తెలపడంతో ములుగు మున్సిపాలిటీకి అవతరించింది ములుగు మున్సిపాలిటీ కలనెర వేరడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ములుగు మున్సిపాలిటీ కళా సహకారానికి కృషిచేసిన మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారని ములుగు జిల్లా అధికార ప్రతినిధి కత్తెరపల్లి భాస్కర్ గారు ఒక ప్రకటనలో మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ములుగు గ్రామ పంచాయితీని మున్సిపాలిటీ గా ప్రకటించినందుకు హర్షం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ములుగు, జనవరి 5, ప్రభాతవార్త :**.. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో గ్రామ పంచాయితీగా ఉన్న ములుగుని మున్సిపాలిటీ గా ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు ప్రాంత ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. .. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని ములుగుని మున్సిపాలిటీ గా ప్రకరించి నందుకు ములుగు జిల్లా కేంద్రంలో గాంధీ బొమ్మ సెంటర్లో బాణసంచా పేల్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. .. గత ప్రభుత్వంలో సాధించలేనిది మన ప్రియతమ నాయకురాలు మంత్రి సీతక్క గారు చేసి చూపించారు. .. ములుగు ప్రజలకు ఎన్నో ఏళ్లుగా ఉన్న కల సాకారం చేసినందుకు రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క గారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడకుల అశోక్ గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ గారు,జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ గారు,మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా గారు,ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింత నిప్పుల భిక్షపతి గారు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి గారు, పిఏసిఎస్ చైర్మన్ చిక్కుల రాములు గారు,జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్ గారు,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్ గారు,జిల్లా అధికార ప్రతినిధి అహ్మద్ పాషా గారు,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోడ రఘు గారు,జిల్లా నాయకులు,యూత్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు,ములుగు ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు

## కహానీల కాంగ్రెస్ రైతన్నలను దగా చేసింది

రైతు భరోసా పై రేవంత్ సర్కార్ మోసంబడే నాగజ్యోతి, బీఆర్ఎస్ ములుగు నియోజక వర్గ ఇంచార్జీ



**ములుగు, జనవరి 5, ప్రభాతవార్త :** కట్టు కథల కాంగ్రెస్ పార్టీ రైతు భరోసాపై మాట తప్పి రైతులను దగా చేసిందని ములుగు మాజీ జెడ్పీ చైర్ పర్సన్, బీఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజక వర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి విమర్శించారు. ఈమేరకు ఆదివారం బడే నాగజ్యోతి ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేసి నేడు మాట తప్పారన్నారు. రైతులకు ఎడాదికి రూ. 15000 ఇస్తామని మ్యానిఫెస్టోలో చేర్చి ఇప్పుడు రూ. 12000 వేలకు పరిమితం చేయడం రైతులను వంచించడమేనన్నారు. రైతులకు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి సర్కారు యావత్తు రైతాంగాన్ని మోసం చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏడాదిపాటు కాలయాపన చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కొర్రీలు, కోతలు పెడుతున్నారని ఆరోపించారు. రైతు భరోసా కు కోత పెట్టి ప్రతి రైతన్నకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుండె కోతును మిగిల్చిందన్నారు. నిబంధల సాకు చూపిస్తూ రైతు భరోసా ను కేవలం రూ. 12000లకు కుదించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసాపై మాట తప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. అధికారం లోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల అమలు కోసం ప్రజల పక్షాన భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని బడే నాగజ్యోతి స్పష్టం చేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ

గోవిందరావుపేట ప్రభాతవార్త



మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు అశోక్ సూచన మేరకు ఆదివారం నాడు గోవిందరావుపేట మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీకు చెందిన శ్రీపతి చంద్రశేఖర్ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ పరామర్శించి, 50 కేజీల బియ్యాన్ని, రెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర రావు, జిల్లా కార్యదర్శి సూదిరెడ్డి జయమ్మ, మండల అధ్యక్షురాలు మద్దాల నాగమణి, తోకల అహల్య, ల్యాగల అనిత, తుమ్మల శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

ములుగు వార్త

## సంతూర్ వారి ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్

ములుగు జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్



**ములుగు, జనవరి 5, ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క గారి ఆదేశాల మేరకు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడకుల అశోక్ గారి సూచన మేరకు.. ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో (సంతూర్ ) వారి ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు ఎర్పాటు చేయగా .. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని వారు ప్రతి సంవత్సరం సంక్రాంతి పండగ సందర్భంగా ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా సంతోషం గా ఉందని .. ఈ ముగ్గుల పోటీల్లో ములుగు జిల్లా కి చెందిన వివిధ మండలాల నుండి వచ్చి పాల్గొన్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. .. ఈ ముగ్గుల పోటీల్లో ప్రతి ఒక్కరూ చాలా మంచి ముగ్గులు వేయటానికి ఎంతో ఓపికగా ఒర్పుగా శ్రమించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. .. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. .. ప్రతి పోటీల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిపోయిన వారు నిరాశ పడకూడదు, మళ్లీ గెలవాడనికి ప్రయత్నించాలి అని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలవాలని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా గారు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ గారు,జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కుమార్ గారు,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్ గారు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి గారు, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి గారు,జిల్లా అధికార ప్రతినిధి అహ్మద్ పాషా గారు,జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్ గారు,పట్టణ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అభినయ్ చారి గారు, యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ ఉల్లెరావు శ్రావణ్ గారు, మహర్షి కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చి రెడ్డి గారు, ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ రాకేష్ గారు, జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రామారావు మృతి తీరనిలోటు

బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగ జ్యోతి



**ములుగు జనవరి 5 ప్రభాతవార్త :** తక్కలపల్లి రామారావు మృతి టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు ఇంచార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి అన్నారు. ఈరోజు ఆమె ములుగు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖా అధ్యక్షుడు తక్కలపల్లి రామారావు గుండెపోటుతో మృతి చెందగా ఆమె ఆయన స్వగృహంలో మృత దేహానికి పూలమాలవేసి, గులాబీ జెండా కప్పి ఆయనకు నివాళులర్పించారు. అంతరం ఆయన అంత్య క్రియలలో పాల్గొన్నారు. మలి విడత తెలంగాణ ఉద్యమంలో టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసిన నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరమని ఆమె అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో గొర్రె సమ్మయ్య, దుర్గం రమణయ్య, రమేష్ రెడ్డి, మహేష్, విజయరాం నాయక్, తిరుపతి, అంజన్ రావు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెకు సిద్ధమవుతున్న పాఠశాల వంట కార్మికులు

వంట కార్మికుల అక్రమ తొలగింపులను నిరోదిస్తూ జీవో విడుదల చేయాలి,

**ములుగు, జనవరి 5, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గున్నాల రాజకుమారి అధ్యక్షతన జరిగిన పాఠశాల వంట కార్మికుల జిల్లా జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యాని ఫెస్టోలో  పాఠశాల వంట కార్మికులకు ప్రకటించిన రూ 10 వేల వేతనం, మెనూ చార్జీల పెంపు విషయం, వంట కార్మికులను అక్రమ తొలగింపులను నిరోదిస్తూ జీవో విడుదల విషయంలోనూ,సంవత్సర కాలంగా కోడిగుడ్ల బిల్లులు, అల్పాహారం బిల్లులు, 9, 10 తరగతుల వంట బిల్లులు, అయిదు నెలలు గా వంట బిల్లులు పెండింగులో ఉన్నా ఏ మాత్రం పట్టించుకోకుండా, కోడి గుడ్ల ధరలైతే కొండెక్కి కూర్చున్న సమయంలో మూడు రూపాయల నష్టం తో ఎలా అందించాలని అన్నారు, ఇప్పుడేమో వారానికి మూడు కోడిగుడ్లు, రోజూ రెండు కూరలు అందించాలని హుకుం జారీ చేస్తే ఎలా సాధ్యం అవుతుంది అన్నారు, సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేయాలని గతంలో అనేక పర్యాయాలు ప్రభుత్వం ధ్రుష్టికి తీసుకు



వెల్లడం జరిగినది అయినా పరిష్కరించడంలో ప్రభుత్వం అశ్రద్ధ చేస్తున్నందున ఏఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు అందుకు అన్నిరకాలుగా కార్మికులు సిద్ధంగా ఉండాలని కోరారు ఈ సమావేశంలో ములుగు,వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి,ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం నుండి వంట కార్మికులు గున్నాల రాజకుమారి,సామల రమ, గడ్డం భారతి,భవాని,కురుసం రాజకుమారి ,లలిత స్వరూప,మనక్క, లావణ్య, రాధిక, లక్ష్మి,డి స్వరూప,కె పద్మ,షఫియాభీ,షంషాభీ,యం స్వరూప, కవిత,యం సరోజన, సుశీల,ఇ పద్మ తదితరులు పాల్గొన్నారు..

# బస్సులు రాక బోసి పోయిన బస్టాండు

కంట్రోలర్ లేకనె బస్సు లు రావడంలేదు

..బస్సుల కోసం రోడ్డుపై ప్రయణికులు

..నిర్లక్షపు నీడలో ఆర్టీసి అధికారులు

**తాడ్వాయి ప్రభాతవార్త (జనవరి05)** మండలకేంద్రంలో నిర్మించిన బస్టాండ్ కు బస్సులు రావడం లేదని ప్రయణికులు ఆరోపిస్తున్నారు. ప్రయణికులు బస్టాండులో ఉంటె బస్సులు లోపటికి రాకుండ రోడ్డుమీదనుంచే వెల్లుతున్నాయి. బస్సులను డ్రైవర్లు లోపడికి తీసుకరాకపోవడం అటునుంచి అటే వెల్లుతున్నాయి.దీంతో బస్టాండులో ఉన్నప్రయణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సులకోసం రోడ్డుకువచ్చి పిల్లాపాపలతో నిలబడి ఎండలో, వానలో గంటల తరబడి నిలబడవలసి వస్తుందంటున్నారు. కంట్రోలరును ఆర్టీసి అధికారులు నియమించలేదు. ఈక్రమంలో బస్సులులోపలికి రానంటున్నారు. ఈవిషయం ఆర్టీసిపైఅధికారులు గ్రహించి కంట్రోలర్ ను నియమించాయలని మండలప్రజలు కోరుతున్నారు. మారుమూల గ్రాలనుంచి ప్రయణికులు బస్టాండుకు వస్తున్నారు. ఇందులో లైట్లులేవు చీకట్లోనె ఉండవలసి వస్తుంది అని,తాగునీళ్లసౌకర్యం కూడలేక రోడ్డువెంబటి గలహోటల్స్ ఇండ్లవద్దకు వెల్లితాగునీటిని అడుక్కని, బాటిల్స్ కొనుక్కోని దాహంతీర్చుకోవలసి వస్తుంది అని ఆవేదన వ్యాక్తంచేస్తున్నారు. అర్టీపె



అధికారులు గతంలో బ్రహ్మాచారిని, శంకర్, శీనువాసును నియమించెను ప్రయణికులకు సౌకర్యంగ బస్సులను బస్టాండులోకి మల్లించేది. ప్రయణికులు సంతోషంగ వెల్లికంట్రోలర్ల సేవలను అభినందించేది. ప్రస్తుతం ఆర్టీసిపైఅధికారులు తాడ్వాయి బస్టాండును ఏమాత్రం పట్టించుకవడం లేదని ఆరోపిస్తున్నారు. డయల్ యువర్ డి,,ఎం అని ముభైల్ లో పెడుతున్నారు. ఈసమస్యను పరిష్కరించాలని మండల నాయకుడు  మహేష్ డిమాండ్ చేశారు. వేలాదిమంది ప్రయణికుల సౌకర్యం కోసంలక్షలాది రూపాయలతో నిర్మించి లక్షనంగ వదిలివేస్తున్నారు.

# కాటాపురం ఎస్సీకాలనికి తాగు నీటిసరఫరా

తాగునీరులేక దాహంతో అలమటిస్తున్న కాలనీవాసులు

..కాలిపోయిన విద్యుత్ మోటర్ పైపట్టింపేది?

..దాహంతో అలమటిస్తున్న కాటాపురం కాలనీవాసులు

వార్త కథనానికి స్పందించదన..

ఏ ఈ సందర్శించి మోటర్ ను అమర్చెను



**తాడ్వాయిప్రభాతవార్త (జనవరి05)** దాహంతో అలమటిస్తున్నకాటాపురం ఎస్సికాలనీ ప్రజలు అనె కథనం వార్త దిన పత్రిక లో అదివారం ప్రచురితమైంది దీనికి ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు స్పందించారు. మండలంలని కాటాపురం ఎస్సీకాలని సందర్శించగ కాలనీప్రజలు తాగునీటి ఎద్దడి నెలకుని ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. 50 కుటుంబాలు నిత్యం తాగునీల్లె అవసరం అయినందున కొందరు మాజీ ఎం,పి,టీ సి ఇంట్లోబోరు ఉంది దాని నీల్లుపట్టుకుని దాహంతీర్చుకుంటున్నామని ఆర్ డబ్లూ ఎస్  అధికారికి చెప్పారు. కాలనీప్రజలు నిత్యం కూలీపనికి వెల్తారు.తాగునీటిని బిందెలు, బకేట్లలో తెచ్చుకుని వెల్లేవాల్లము అనితెపారు. ఆ ఆదివారం సాయం త్రం వరకు తాగునీటిని అందిస్తామని ,కొత్తమోటర్ అమర్చు తున్నామని తెలపడంతొ కాలనీ ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అన్నారంలోని బోర్ కాలిపోయిన ఏరియకు వెల్లారు. కారోబార్ యాకూబ్ జి పి సిబ్బంది కొంకతిసత్యం, నాగేష్, ఎస్సీకాలనికి చెందిన మర్రి నరేష్ ఉన్నారు. బోర్ కు కొత్తమోటర్ ను అమర్చినారు. ఈక్రమంలో ఎస్సీకాలనీకి తాగునీటీ సరఫరా కావడంతో ఏ ,,ఈ,,పరశీలించి వెల్లారు. వార్తదినపత్రిక కథనానికి అధికారులు కొత్తమోటర్ నుమరుసటిరోజునె అమర్చి తాగునీటిని సరఫరా చేసినందుకు వార్త రిపోర్టర్ కు కాలనీ ప్రజలు దన్యవాదాలు తెలిపారు.

# చికిత్సపొందుతున్న క్షతగాత్రుడిని పరామర్శ

.....మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల



**మర్రిగూడ,జనవరి5,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలం ఎర్రగండ్లపల్లికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకుడు సంతోష్ యాదవ్ తండ్రి లక్ష్మయ్య గత రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకొని మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ఉదయం ఎల్బీనగర్ యశోద ఆసుపత్రిలో ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. అదేవిదంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్,పి.నరసింహారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ముద్దం శ్రీనివాస్,వనపర్తి వెంకటయ్య,మెరుగు మురళి, చామకూర వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏటూరునాగారం వార్త

# కట్ట మరమ్మతు సరే కాలువల మరమ్మతుల సంగతేంటి ?

*ములుగు, జనవరి 5, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట శివారులో గల మారేడుగొండ చెరువు కట్ట మరమ్మతు పనులు త్వరలో చేపట్టనున్నట్లు తెలిసింది. గత సంవత్సరం న్నర క్రితం కురిసిన అతి భారీ వర్షాల కారణంగా మారేడు కొండ చెరువుకు ఆరు చోట్ల భారీ గండ్లు పడి నీరంతా బయటకు వెళ్లిపోయింది. దీనితో గత మూడు పంటలు రైతులు నష్టపోయారు నీటిపారుదల శాఖ అధికారుల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించగా ఇన్చార్జి మంత్రి సీతక్క కట్ట మరమ్మతుకు రూపాయలు రెండు కోట్ల 60 లక్షలు ప్రభుత్వం నుండి మంజూరు చేయించడం జరిగింది. కట్ట మరమ్మతు పనులకు గాను టెండర్ ప్రక్రియ పూర్తికాగా కాంట్రాక్టర్ అగ్రిమెంట్ సైతం చేసుకోవడం జరిగింది. వీలైనంత త్వరలో మంత్రి చేతుల మీదుగా కట్ట మరమతు పనులు చేపట్టనున్నారు. ఇదిలా ఉంటే మారేడుగొండ చెరువు కట్ట కు అధికారులు రెండు తూములు ఏర్పాటు చేస్తున్నారు గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువు తెగి వచ్చిన వరదతో ప్రధాన కాలువల ఆనవాళ్లు కనిపించకుండా పోయాయి. ప్రస్తుతం కట్ట మరమ్మతుకు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం కాలువల మరమ్మతు కూడా చేపట్టాలని ఆయకట్టు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత నీటిపారుదల శాఖ ఏఈ జయంతిని సంప్రదించగా ఆమె మాట్లాడుతూ కట్ట మరమతు పనులు పూర్తిగా గాగానే కాలువల మరమ్మతులు కూడా చేపట్టి రైతులకు ఆయకట్టు పొలాలకు నీరు అందించేలా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

# రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ మానక్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైన శివ తులసి

*చింతపల్లి,జనవరి5,ప్రభాతవార్త:*

ఈ నెల 3,4 తేదీల్లో నల్లగొండలోని డాన్‌బోస్కో ఉన్నత పాఠశాల యందు నిర్వహించిన జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో జడ్పీహెచ్‌ఎస్ కుర్మపల్లిలో పదవ తరగతి చదవుతున్న శివ తులసి ప్రదర్శించిన సేఫ్టీ ఎలక్ట్రికల్ స్ట్రీట్ పోల్ అనే ప్రాజెక్టు స్టేట్ లెవెల్‌కు ఎంపికై శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రం,మెమెంటోను అందుకున్నారు.ఈ ప్రాజెక్టు గైడ్ టీచర్ సిలువేరు నారాయణ మాట్లాడుతూ వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా కరెంటు స్తంభాలకు కూడా కరెంటు ప్రవహించడంద్వారా అనేకమంది ప్రమాదాలకు గురి అవుతున్నారని,దానికి నివారించడానికి ఏర్పాటు చేసిందే ఈ ప్రాజెక్టు అని అన్నారు.దీనిలో ముఖ్యంగా కరెంటు స్తంభంలో కరెంటు ప్రవహిస్తున్నప్పుడు అలర్ట్ చేయడానికి హెచ్చరికగా రెడ్‌లైట్ అమర్చడం జరిగిందని,దానిని కూడా గమనించకుండా కరెంట్ పోల్ దగ్గరికి వెళ్తే బీప్ సౌస్తుందని తెలిపారు.దీంతో ఎవరు కూడా కరెంట్ ప్రవహిస్తున్న స్తంభాన్ని ముట్టుకోకుండా తద్వారా ప్రమాదాలకు గురి కాకుండా ఉంటారని తెలియజేశారు.ఈ ప్రాజెక్టు స్టేట్ లెవెల్‌కి ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు ఆ విద్యార్థినిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పద్మశాలి క్యాలెండర్ ఆవిష్కరణ

*చండూరు/గట్టుప్పల్,జనవరి5,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండల పరిధిలోని మార్కండేయస్వామి దేవస్థానంలో 2025 సంవత్సర పద్మశాలి క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు అవ్వారు శ్రీనివాస్, తాజా మాజి జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం,మాజి ఎంపిటిసి చెరుపల్లి భాస్కర్,మాజి సర్పంచ్ కర్నాటి అశోక్,దేవస్థాన పాలకవర్గ సభ్యులు,పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కాదు... రాబందుల పాలన

**దుగ్గొండి, జనవరి 5, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా కల్పించి ఆర్థికంగా చేయూతనిస్తామని చెప్పిన పాలకులు రాబందుల్లాగా వ్యవహరిస్తున్నారని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎన్నికల హామీల్లో 15వేలు ఇస్తానని ప్రస్తుతం 12వేల రూపాయలను ఇస్తామని చెప్పడం సరికాదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆదమరిచి రైతులకు వ్యవసాయానికి కీడు చేసే పనులు ఉన్నారన్నారు. మేనిఫేస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతుండగా రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయడం సరికాదన్నారు. నేడు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు నిరసన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి, మాజీ ఎంపిటిసిలు పిండి కుమారస్వామిలు, సింగతి రాజన్న, మాజీ సర్పంచ్ మేర్గు రాంబాబు, నాయకులు గాదెం రాజు తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మంపేట హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**దుగ్గొండి, జనవరి 5, ప్రభాతవార్త**

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ. మండలంలోని తిమ్మంపేట హైస్కూల్‌లో 2000-2001లో పదో తరగతిలో బ్యాచ్‌కు చెందిన 17మంది ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముందుగా 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న సందర్భంగా ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని ఆలింగనం చేసుకున్నారు. చదువులు చెప్పిన ఉపాధ్యాయులను మెమోంటో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. చదువు నేర్చుకున్న తరగతి గదులను ఒక్కసారి తిరిగి గతంలో జరిగిన వాటిని నెమరు వేసుకున్నారు. వివిధ స్థాయిలో విద్యార్థులు స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్, ఉపాధ్యాయులు చంద్రమౌళి, రాజేశ్వర్‌రావు, జయప్రద, షహాన పర్వీన్, సారంగపాణి, సమ్మిరెడ్డి, యాకయ్య, పుజరి మనోజ్‌కుమార్, విద్యార్థులు దండు కర్ణాకర్, పాలడుగుల శివ, నాగెల్లి సుభాష్, రఘు, కర్ణాకర్, కృష్ణంరాజు, శంకర్, రాజేందర్, రమేష్, రాజు, శైలజ, ఝాన్సీ, విజయ, రమ, శ్వేత, లావణ్య, రజిత, జ్యోతి, మస్తాన్‌బీ, దీపా, దీపికి, రాజమ్మ, కవిత, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## 108 సిబ్బంది సహకారం మరువలేనిది

**నెక్కొండ, జనవరి 5, ప్రభాతవార్త**

అత్యవసర సమయాల్లో 108 సిబ్బంది సహకారం ఎప్పటికి మరిచిపోలేమని బాధితుడి బంధువులు పేర్కొన్నారు. నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి నెక్కొండ బ్రిడ్జి సమీపంలో ఆదివారం బీరవెల్లి నవీన్ అనే వ్యక్తి వరంగల్ నుంచి గాజులగట్టుకు వెళుతుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో సమీపంలోని కల్వార్టును ఢీకొన్నాడు. ఈ ఘటనలో నవీన్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఇదే క్రమంలో సమాచారం అందుకున్న చెన్నారావుపేట 108 సిబ్బంది రిజేంద్రప్రసాద్ పైలెట్ నాగరాజులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. బాధితునికి ప్రథమ చికిత్స అందించి నర్సంపేట ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ ప్రమాదం జరిగిన సమయంలో నవీన్‌కు సంబంధించిన బ్యాగును సిబ్బంది తీసుకొని భద్రపరిచారు. అందులో ఉన్నటువంటి నగదు రూ.4లక్షలు, బంగారాన్ని 108 సిబ్బంది తిరిగి బాధితుడికి వైద్యుల సమక్షంలో అందించారు. కాగా ఆపద సమయంలో వైద్య సేవలతో పాటు ఇలా నగదును తిరిగి అందివ్వడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేసి సిబ్బందిని అభినందించారు. వీరి సహకారం తాము ఎప్పటికి మరిచిపోలేమని సంతోషం వ్యక్తం చేశారు.



## అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధం

**నల్లబెల్లి, జనవరి 5, ప్రభాతవార్త**

ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు డా.బానోతు సారంగపాణి అన్నారు. ఆదివారం నల్లబెల్లి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బిఆర్‌ఎస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ ప్రజల సాక్షిగా రాహుల్‌గాంధీ తోటి రైతు భరోసాను 15వేలు చేసి ఇస్తామని హామి ఇచ్చిందో దానిని ఇప్పుడు 15వేల నుండి 12వేలకు తగ్గించి చెప్పి తెలంగాణ ప్రజలను, రైతులను మోసం చేసిందన్నారు. ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసే నాయకుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని అక్రమ అరెస్టులు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరచ్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, క్లస్టర్ ఇంచార్జి గందే శ్రీనివాస్‌గుప్తా, నానబోయిన రాజారామ్‌యాదవ్, క్యాతమ్ శ్రీనివాస్, గుమ్మడి వేణు, గోనెల నరహరి, నాగెల్లి శ్రీనివాస్, వేల్పుల రవి, పాండవుల రాంబాబు, ఎండి నన్నెసాహెబ్, పెండ్యాల మహేందర్, బూస సదయ్య, మోటూరి హరీష్, దుర్గాని రాజు తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి సంక్షేమ సంఘం నల్లబెల్లి మండల కమిటి ఎన్నిక

**నల్లబెల్లి, జనవరి 5, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది.ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి నల్లబెల్లి మండల రెడ్డి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కాసర్ల నర్సింహారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పొన్నం యాకుబ్‌రెడ్డి తౌటిరెడ్డి రాజిరెడ్డిల ఆధ్వర్యంలో రెడ్డి సంఘం మండల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మండల అధ్యక్షునిగా రుద్రగూడెం గ్రామానికి చెందిన మల్లాడి జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కన్నారావుపేట గ్రామానికి చెందిన ఇట్టె కృష్ణరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా చార్ల శివారెడ్డి, కోశాధికారిగా సంకెపల్లి రామచంద్రారెడ్డి, ప్రచారకార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన పరిపాటి రవీందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా చల్లా శ్రీనివాస్‌రెడ్డి, అల్ల జితేందర్‌రెడ్డి, అబ్బు విజేందర్‌రెడ్డి, పోరెడ్డి జితేందర్‌రెడ్డి, వేముల సంపత్‌రెడ్డి, ముదిరెడ్డి సతీష్‌రెడ్డి, బొమ్మిడి కొమురారెడ్డి, ముకిన రాంబాబురెడ్డి, వర్ణం రమణారెడ్డి, ఏడెల్లి గణపతిరెడ్డి, చిట్యాల ఉపేందర్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది.

## సంచాలనాత్మక కథనాలకు వార్త పత్రిక ఒక దిక్సూచి

**నెక్కొండ, జనవరి 5, ప్రభాతవార్త**

ప్రజలకు ఎన్నో సంచాలనాత్మక కథనాలను చేరవేసే వార్త పత్రికి ఒక దిక్సూచి అని నర్సంపేట టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం నెక్కొండలో టిపిసిసి సభ్యులు, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి చేతుల మీదుగా వార్త 2025 దినపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరిగే సంఘటనలు, విషేశాలు, ప్రభుత్వ పథకాలు వివిధ అంశాలను అనునిత్యం ప్రజలకు చేరవేసే వార్త పత్రికకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ మహిళ మండల అధ్యక్షురాలు తాటిపర్తి నాగేంద్రమ్మ, కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు దొడ్డ విజయ్, చల్ల పాపిరెడ్డి, ఆవుల శ్రీనివాస్, లావుద్య తిరుమల్, ఈదునూరి సాయి కృష్ణ, సింగం ప్రశాంత్, గడుదాసు వేణుగోపాల్, బర్ల వీరభద్రం, మహిళా పట్టణ అధ్యక్షురాలు రామారపు శిరీష తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**నెక్కొండ, జనవరి 5, ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని అప్పలరావుపేట గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెక్కొండకు చెందిన బానోతు పీరు(62) అనే వ్యక్తి ఆదివారం తెల్లవారు జామున తన వ్యవసాయ బావి వద్దకు వెళుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతిచెందినట్లు మృతుడి కొడుకు బానోతు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న నెక్కొండ పోలీసులు తెలిపారు.

## కేసముద్రంలో దూరదర్శన్ 'మస్త్ మజా'

**కేసముద్రం, జనవరి 5, ప్రభాతవార్త**

కేసముద్రంలో ఆదివారం దూరదర్శన్ యాదగిరి వారి ఆధ్వర్యంలో 'మస్త్‌మజా' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక హరిహర గార్డెన్స్‌లో రోజంతా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఆటలు, పాటలు, నృత్యాలు, వివిధ కళారూపాల ప్రదర్శన పట్టణ వాసులను ఆకట్టుకుంది. శ్రీలక్ష్మి గణపతి కిట్టి క్వీన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో 50 మంది మహిళలు పాల్గొని సందడి చేసారు. ఈ కార్యక్రమంలో కిట్టి క్వీన్స్ ప్రతినిధులు, దూరదర్శన్ కార్యక్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త**

గూడూరులోని గుడి బజారుకు చెందిన సమ్మెట లోకేశ్వర్‌గౌడ్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామితో పాటు కాంగ్రెస్ నాయకులు ఎండి యాకుబ్‌పాషా, కన్నబోయిన వెంకన్న, పెసరి శివ, యాదగిరి, శివకృష్ణ, మల్లేష్‌యాదవ్, కుమారస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్‌డ్డి, రోడ్ రావణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు పాలాభిషేకం..

### సాగు చేసే భూమికే రైతు భరోసా, గుట్టలు పుట్టలు, రాళ్లు రప్పలకు రైతు భరోసాలేదు...

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి

ప్రభాతవార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో శనివారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఆరు గ్యారెంటీలలో భాగంగా రైతు భరోసా కింద అమలు చేసిన 12000 రూపాయలను కేబినేట్ ఆమోదం పొందిన తర్వాత మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్యులు ప్రభాకర్ గౌడ్ కు పాలాభిషేకం చేస్తున్నట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ 12,000 హార్దిక సాయంతో పాటు సంక్రాంతి కానుకగా నూతన రేషన్ కార్డులు సాగు చేసే భూమికే రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు 12 వేల రూపాయల ఆర్థిక సాయం క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయాన్ని హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేసినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు రూపొందించిన మేనిఫెస్టో దశల వారిగా అమలు చేస్తూ వస్తుందని ఈ సందర్భంగా ఉన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తో పాటు మాజీ మండల అధ్యక్షులు సుఖినే సంతాజి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి) మాజీ మండలయూత్ అధ్యక్షులు హింగే శ్రీకాంత్ మాజీ సర్పంచి గొడిశాల యాదగిరి గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ గోడిశాల రాజయ్య నాయకులు శనిగరపు వెంకటేష్ పాక రమేష్ బోల్లెపోగు రమేష్ స్వామి జగన్ సారయ్య యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అంబాల స్వామిఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఏల్తూరి రత్నాకర్ అంబాల రమేష్ సాహూ అభిలాష్ భీమ్, మాణికిరణ్, అంబాల యువరాజ్ వివిధ గ్రామాల అధ్యక్షులు రవీందర్, సంపత్, రమేష్ రాజేందర్, ప్రభాకర్ యూత్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## కలెక్టర్ ఏచ్చరిక బోర్డు పెట్టిన వినని కేజీ విల్స్ డ్రైవర్లు....

### యదేచ్ఛగా నడిరోడ్డుపై కేజీవీల్స్ రవాణ

ప్రభాత వార్త ఎల్క్ తుర్తి

మండల పరిధిలోని ధామేర గోపాల్ పూర్ సూరారం చింతలపల్లి తదితర గ్రామాల్లో నడిరోడ్డు మీద నుండి కేజీవీల్స్ తో ట్రాక్టర్ లు వెళ్ళడం ద్వార లక్షల రూపాయలతో వేసిన ప్రధానమైన రోడ్లు సర్వ నాశనం అవుతున్న క్రమములో జిల్లా కలెక్టర్ పోలీస్ యంత్రాంగం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన వారి వైఖరి మారడం లేదు రొడ్డు మీదనుండి కేజీ వీల్స్ తో నడుపకూడదు అని ఎచ్చరిక బోర్డు లో 5000రు జరిమాన విధించి కఠినగా శిక్షలు ఉంటాయనిజిల్లా పాలన అధికారులు బోర్డు ఏర్పాటు చేసినా కుడా ట్రాక్టర్ డ్రైవర్లు ఓనర్లు యదేచ్ఛగా నడిరోడ్డు మిధనుండి తీసుక పోవడం పై ప్రజలు మండ్డి పడుచున్నారు పోలీస్ యంత్రాంగం ప్రజాలకు సౌకర్యార్థం వేసిన రోడ్ల మిదనుండి విచ్చలవిడిగా కేజీ వీల్స్ తో వెలుచున్నా వారిని చట్టరీత్య చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకుపోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




## ఎక్సైజ్ కాలనీ పేకాట అడ్డాపై టాస్క్ ఫోర్స్ దాడి

### 5 గురు పేకాటరాయుళ్ల అరెస్ట్ 14 వేల 750 నగదు,5 మొబైల్స్ సీజ్

వరంగల్ క్రైమ్, జనవరి 5 , ప్రభాతవార్త

హోలీ డే వస్తుందంటే చాలు పేకాటరాయుళ్ళు ముందస్తుగానే పేకాట అడ్డాను ప్లాన్ చేసుకుంటున్నారు. ఏ ప్రభుత్వ సెలవు వచ్చిన ప్రతి సండే రోజున రెగ్యులర్ గేమింగ్ ప్లానింగ్ పేకాట ఎలాగూ ఉండనే ఉంటుంది. హన్మకొండ జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కాలనీలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం ను వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులకు చేరడంతో టాస్క్ ఇన్స్ పెక్టర్ బాబులాల్ నేతృత్వంలో ఆదివారం ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో 14 వేల 750 రూపాయల నగదు 5 మొబైల్ ఫోన్లు,5 పేకాటరాయుళ్లు పట్టుబడ్డారు. విజయపాల్ కాలనీకి చెందిన బండ రమణ రెడ్డి (40), కనకదుర్గ కాలనీకి చెందిన పల్లెబోయిన రాజీ రెడ్డి (50), శ్రీనివాస్ కాలనీకి చెందిన ముప్పిడి భాస్కర్ (57), ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల గ్రామానికి చెందిన మైస ఏలీయా (47), దుగ్గొండి మండలం చాపలబండ గ్రామానికి చెందిన గుడిపెల్లి శ్రీనివాస్ రెడ్డి (44) లను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి చర్యల కోసమై సుబేధారి పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేసుకొని విచారణకు సాగిస్తున్నారు.



## వరంగల్ జిల్లా టి యు డబ్ల్యు జె (ఐజెయు) జిల్లా కమిటీ సమావేశం

జనవరి 5, ప్రభాతవార్త

వరంగల్ కలెక్టరేట్ :వరంగల్ నగరంలోని లక్ష్మీపురం లో గల తూర్పు జర్నలిస్ట్ పరపతి సంఘం భవనంలో టి యు డబ్ల్యు జే( ఐజేయు) జిల్లా అధ్యక్షులు శ్రీ రాం రామచందర్ అధ్యక్షత న జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది . ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని పలు అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. తీర్మానంలో నూతన సభ్యత్వం కార్యక్రమం, యూనియన్ సభ్యులకు యూనియన్ గుర్తింపు కార్డు తో పాటు వాహనాలకు స్టిక్కర్ల పంపిణి , యూనియన్ సభ్యులకు ఆరోగ్య సమస్యలపై ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు, అక్రిడేషన్ కమిటీలో మూడు నియోజకవర్గాలకు గాను సముచిత స్థానం కల్పించడం, గతంలో 10 సంవత్సరాలు వర్కింగ్ జర్నలిస్ట్ అయి ఉండి ప్రస్తుతం పిడిఎఫ్ పేపర్లు, యూట్యూబ్ ఛానల్ లో పని చేస్తున్న జర్నలిస్టులకు ఐజేయు సభ్యత్వము ఇచ్చుట, తదితర అంశాలపై శనివారం ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఐజేయు అధ్యక్షులు రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు జన్ను స్వామి,కుర్న వెంకటేశ్వర్లు (వెంకన్న), కోశాధికారి వడిచర్ల శ్రీనివాస్, ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోదాటి గోపాల కృష్ణ, జాయింట్ సెక్రెటరీ బొల్ల అశోక్, కార్యవర్గ సభ్యులు బొమ్మగాని సతీష్ కుమార్, శీలం రమేష్, మహాదేవుని జగదీష్, ప్రసాద్ రెడ్డి, దేసు లక్ష్మణ్, నాజర్, దొడ్డ శ్రీనివాస్, సంగెం రమేష్, తదితరులు పాల్గొన్నారు.






## జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

జనవరి 5, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :

జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం ఖిలా వరంగల్ మండలంలోని జక్కలొద్ది తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా జూనియార్ కళాశాల నిర్వహణ పరిస్థితుల,విద్యా విధానం పై విద్యార్థుల తో పరిస్థితులు తెలుసున్నారు. కళాశాల ప్రాంగణం క్లాస్ రూమ్ లో శుభ్రంగా ఉంచుకునేలా ఉండాలని కళాశాల యాజమాన్యాన్ని ఆదేశించారు. హాస్టల్ వంటశాల పరిశీలించి ఈ రోజు పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే అంశాన్ని ఈ రోజు జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అవసరమైన నోట్ బుక్స్ తో పాటు పరీక్షా కిట్స్ ను జిల్లా కలెక్టర్ గారు పంపిణీ చేశారు..అందుకు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్ప సంబంధిత అధికారులు పాల్గొన్నారు





## దామెరలో ముగ్గుల పోటీలు గెలుపొందిన వారికి బహుమతుల పంపిణీ.

ప్రభాత వార్త ఏల్కతుర్తి

మండలంలోని దామెర గ్రామంలో ఆదివారం రోజున హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు గ్రామంలో ముగ్గుల పోటీలను కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ తాజా మాజి సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయగా గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు వారిలో. మొదటి బహుమతిగా మంతూర్తి వర్షిత 2వ బహుమతి స్వర్ణలత 3వ చిర్లవంచ ప్రత్యూష కు బహుమతులు వచ్చినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు సాయి లక్ష్మీ నస్రీన్ విమల రమ శ్యామల తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సతూరి ప్రభాకర్ సాతుర్ సదానందం రోడ్డుపోయిన సురేషు రమేష్ , తదితరులు పాల్గొన్నారు. ...



# సిపిఎస్ అభ్యర్థిని శాసనమండలి సభ్యునిగా పంపించాలి

**-టీఎస్‌సీపీఎస్ యూనియన్ అధ్యక్షులు కాకాని లక్ష్మణమూర్తి**

*జనగామ టౌన్, జనవరి 5 ప్రభాతవార్త :*

సీపీఎస్ అభ్యర్థిని శాసనమండలి సభ్యునిగా పంపించాలని టీఎస్‌సీపీఎస్ యూనియన్ అధ్యక్షులు కాకాని లక్ష్మణమూర్తి తెలిపారు. జనగామ జడ్పీహాల్లో ఆదివారం జరిగినటువంటి కార్యవర్గ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు లక్ష్మణమూర్తి మాట్లాడుతూ గతపదిహేళ్లుగా ఉద్యమిస్తున్న ఇంకా సిపిఎస్ అంతం కాకపోవడంతో శాసన మండలిలో సిపిఎస్ పక్షాన మాట్లాడే వ్యక్తి లేకపోవడమే కారణమని భావించి ఈసారి ఎమ్మెల్సీగా టిఎస్‌సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొలిపాక వెంకట స్వామిని బలపరిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రభుత్వం ఏర్పడితే సిపిఎస్ రద్దుచేసి పాతపెన్షన్ అమలు పరుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ సభసాక్షిగా హామీఇవ్వడం జరిగింది. కానీ వరంగల్‌సభ సాక్షిగా ఇచ్చినహామీని సత్వరమే అమలుపరిచి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో ఉద్యమాలను చూసినటువంటి కేంద్రప్రభుత్వం సిపిఎస్‌ను పక్కకుపెట్టి యూనిఫైడ్ పెన్షన్ స్కీమును అమలు పరచబోతుందని దీనిపై రాష్ట్రప్రభుత్వ నిర్ణయాన్ని ఏప్రిల్‌నెలలో తెలియజేయాలన్నారు. ఇప్పుడు యూనిఫైడ్ పెన్షన్స్ స్కీంఅమలు చేస్తే రెండులక్షల ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలు జీవితం అగమ్య గోచరమవుతుందన్నారు. శాసనమండలి ఎమ్మెల్సీ అభ్యర్థి కొలిపాక వెంకటస్వామి మాట్లాడుతూ గత 20ఏళ్లుగా ప్రభుత్వాలు అన్ని సిపిఎస్ ఉద్యోగులను మోసం చేస్తుందని అన్నారు. తాను గత దశాబ్దకాలంగా సిపిఎస్ ఉద్యమంలో పాల్గొని సీపీఎస్ ఉద్యోగుల బాధలు చూసానని అందుకే అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాన్ని స్వచ్ఛందంగా వదిలేసి సిపిఎస్ ఉద్యోగుల పక్షాన శాసనమండలి అభ్యర్థిగా నిలబడినట్లు తెలిపారు. సిపిఎస్ ఉద్యమంలో ఇదివరకే గ్రాటివిటీ ఫ్యామిలీ పెన్షన్ సాధించామని, ఇక సర్వీస్‌పెన్షన్ ఇస్తే పాత పెన్షన్ అమలు అవుతుందన్నారు. ప్రభుత్వం సత్వరమే పాతపెన్షన్ అమలుచేసి రెండులక్షల ఉద్యోగుల జీవితాలలో వెలుగునింపాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిసోజు లింగమూర్తి, జిన్నారపు బుచ్చన్న, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడం మనోజ్ కుమార్, కోశాధికారి బెజ్జం సునీల్‌కుమార్, హనుమకొండ జిల్లాఅధ్యక్షులు కందుల జీవన్‌కుమార్, జనగామ సహాధ్యక్షులు సుభాష్, రాజేష్, త్రిపాల్‌రెడ్డి, రాజు ఉపాధ్యక్షులు రామనందగిరి, జే.రమేష్, మహిళా ఉపాధ్యక్షురాలు సుకన్య, రజిత, సుహాసిని, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.సదానందం, గాంధీ, సంయుక్త కార్యదర్శి గౌతమ్‌రాజ్, శ్రీధర్‌యాదవ్, కార్యదర్శి గ్యాదర్ల కుమారస్వామి, మంజుల, సాయిచంద్ ఉద్యోగ ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.




## టీపీటీఎఫ్ డైరీ క్యాలెండర్ 2025 ఆవిష్కరణ

*జనగామ టౌన్, జనవరి 5 ప్రభాతవార్త :*

ప్రజాపాలనలో ఏడాది గడిచినా సందర్భంగా పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, అదేవిధంగా ఉపాధ్యాయులకు, విద్యారంగానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపీటీఎఫ్) జనగామ జిల్లా కార్యాలయం ఉమాపతిభవన్‌లో ఆదివారం ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు ఎన్.ఎన్.రాజు, యం.డి.అంకుశావలి, స్టేట్‌కౌన్సిలర్ కుర్రెముల యాదగిరి, సీనియర్ నాయకుల చేతుల మీదుగా టిపిటిఎఫ్ నూతన సంవత్సరం 2025 డైరీ-క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరంలో నైనా విద్యారంగ సమస్యలు పరిష్కరించి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు. ప్రజాపాలనకు ఏడాది గడిచినా సందర్భంగా సంవత్సరం క్రితం ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యారంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయంబర్స్ మెంట్, జీపీఎఫ్, సరెండర్ లీవు బిల్లులను వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న కరువుభత్యాన్ని వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.ఎన్ రాజు, యం.డి.అంకుశావళి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయైన డిమాండ్స్ పరిష్కరించాలని, సమానపనికి సమాన వేతనం అనే రాజ్యాంగ విలువను కాపాడాలని అన్నారు. పిఆర్సి నివేదిక విడుదలచేసి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పూర్వ అధ్యక్షులు బి.లక్ష్మయ్య, సీనియర్ నాయకులు డి.నర్సింహారెడ్డి, టి.రామచంద్రం, వి.సదానందం, జిల్లాకమిటీ నాయకులు ఇమ్మడి అశోక్, సిహెచ్. సత్యనారాయణరెడ్డి, యం.లక్ష్మణ్ జీ, యు.శ్రీహరి, వై.వజ్రయ్యా, జే.రాజేందర్, బి.వెంకన్న, కే.సునంద, తోటరాజు, పి.రమేష్, వివిధ మండలాల బాధ్యులు జి. లచ్చి రాం, జే.వరప్రసాద్, బి.శ్రీనివాస్, కే.రాజయ్య, గుంటిపల్లి శ్రీనివాస్, రవిశంకర్, సత్యనారాయణపాల్గొన్నారు.




## డిప్యూటీ సీఎం కాన్వాయ్‌లో అపశృతి

**- అదుపుతప్పి చెట్లపొదల్లోకి దూసుకెళ్లిన పోలీసు వాహనం**

**- ఎస్సై చెన్నకేశవులు, డ్రైవర్‌కు తప్పిన ప్రమాదం**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఎస్కార్ట్‌గా వెళ్లిన జనగామ ఎస్‌ఐ వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కన చెట్లపొదల్లోకి దూసుకెళ్లి తృటిలో పెనుప్రమాదం తప్పిన సంఘటన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాన్వాయ్‌లో చోటు చేసుకుంది. ఆదివారం వరంగ ల్‌లో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెళ్తున్నారు. ఈ క్రమంలో జనగామ జిల్లాలో ని పెంబర్తి కాకతీయ కళాతోరణంవద్ద నుంచి డిప్యూటీ సీఎంఎస్కార్ట్ ముందు నుంచి జనగామ ఎస్‌ఐ చెన్నకేశవులు వాహనం వెళ్తుంది. ఈ సందర్భంగా కొద్దిదూరం వెళ్లగానే ఆయన వాహనం అకస్మాత్తుగా అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈసంఘటనలో కారుపాక్షికంగా దెబ్బతినగా ఎస్‌ఐ చెన్నకేశవులు, డ్రైవర్ తృటిలో పెనుప్రమాదం తప్పి సురక్షితంగా బయటపడ్డారు. కాగా, ఈసంఘటనపట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరంగల్ సీపీతోపాటు డీసీపీలకు ఫోన్‌చేసి సంఘటనపట్ల విషయం తెలుసుకొని పరామర్శించగా, అదేవిధంగా ఎస్‌ఐ చెన్నకేశవులును సీపీతోపాటు డీసీపీ ఇతరపోలీసు ఉన్నతాధికారులు సంఘటనపట్ల విషయంతెలుసుకొని ఫోన్‌ద్వారా పరామర్శించినట్లు సమాచార



## మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో కట్ల రాజేందర్‌కు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 5 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన కట్ల రాజేందర్‌కు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ డాక్టరేట్‌ను ప్రకటించారు. డాక్టర్ కట్ల రాజేందర్ "మెకానికల్ క్యారెక్టరైజేషన్ అండ్ ఆప్టిమైజేషన్ ఆఫ్ మెటల్ మాట్రిక్స్ కాంపోసిట్స్" అనే అంశంపై కిట్స్ కళాశాల అధ్యాపకులు ఆచార్య కే.ఈశ్వరయ్య పర్యవేక్షణలో తనసిద్ధాంత గ్రంథాన్ని పూర్తి చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని భ్యాజీపేట గ్రామానికి చెందిన డాక్టర్ కట్ల రాజేందర్ ప్రస్తుతం హైదరాబాదులో చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీలో మెకానికల్ డిపార్ట్మెంట్ మరియు సిడి ఈటిపి ఆపరేషన్స్‌లో పనిచేస్తున్నారు. డాక్టర్ రాజేందర్‌కు పలువురు అధ్యాపకులు కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.



# జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఆదర్శ వైద్యులసంఘం నూతన మండలకమిటీ ఎన్నిక

*బచ్చన్నపేట, జనవరి 5 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండల ఆదర్శ వైద్యులసంఘం నూతన మండలకమిటీ అధ్యక్షులుగా బండారి ఆంజనేయులు, కార్యదర్శిగా రాపల్లి చక్రపాణి, ఉపాధ్యక్షులుగా దొంతుల ఉమా మహేశ్వర్, కోశాధికారిగా నారా ప్రసాద్, గౌరవ అధ్యక్షుడిగా బైరగొని కనకయ్యగౌడ్, కార్యవర్గ సభ్యులుగా ఇటికలా అభినయ్, కొంతమ్‌రామ్, ఎలికట్టి శ్రీను, మదూరి రామనాథం, బత్తుల రాజేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు ఎఎమ్ కృష్ణ, అల్లి ఉమాకాంతం, కేతోజు భాస్కర్, మంతెన రమేష్ వివిధ గ్రామాల ఆదర్శవైద్యులు పాల్గొన్నారు.



## సోమేశ్వరుడికి స్వర్ణపుష్ప అర్చన

*పాలకుర్తి, జనవరి 5 ప్రభాతవార్త :*

పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వరలక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. సుదూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ



పరిసరాలు కిటకిటలాడాయి. గర్భగుడిలో స్వామివారికి స్వర్ణపుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాదుకు చెందిన భక్తుడు శ్రీరామ్‌శెట్టి సునీల్‌కుమార్ దంపతులు గతంలో తమ కోరిక నెరవేరాలని స్వామివారిని మొక్కుకున్నారు. కోరిక నెరవేర్చడంతో వారు108బంగారు పుష్పలను స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్‌బాబు, అర్చకులు డివిఆర్‌శర్మ, అనిల్‌కుమార్, నాగరాజు, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కట్ల రాజేందర్‌కు డాక్టరేట్

*నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త*

మండలంలోని బాంజిపేట గ్రామానికి చెందిన కట్ల రాజేందర్‌కు కాకతీయ యూనివర్సిటి డాక్టరేట్ ప్రకటించింది. రాజేందర్ చైతన్య డీమ్డ్ టుబి యూనివర్సిటి హైదరాబాద్‌లో మెకానికల్ డిపార్ట్మెంట్ అండ్ సీడీ ఈటీపీ ఆపరేషన్స్‌లో పని చేస్తున్నారు. ఆయన మెకానికల్ క్యారెక్టరైజేషన్ అండ్ ఆప్టిమైజేషన్ ఆఫ్ మెటల్ మ్యాట్రిక్ కంపోసిట్స్‌లో గైడ్ కే.ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పరిశోధనాత్మక విశ్లేషనాన్ని సమర్పించగా ఆయనకు డాక్టరేట్ లభించింది.



# రూ.11 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు

**-తిమ్మరాయినిపహాడ్ పాపయ్యపేట రహదారికి మహర్ధశ**

**-ఎమ్మెల్యే దొంతికి రుణపడి ఉంటాం**

చెన్నారావుపేట, జనవరి 5, ప్రభాతవార్త

నిన్న మొన్నటి వరకు ఇరుకు రోడ్డుతో ఇబ్బందులు పడిన తిమ్మరాయినిపహాడ్, పాపయ్యపేట రహదారికి మహర్ధశ వచ్చిందని చెప్పవచ్చు. ఏకంగా కోట్లాది రూపాయలతో నిధులు మంజూరి కావడంతో ఈ ప్రాంత వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నర్సంపేట- నెక్కొండ మార్గాన్ని కలుపుతూ జోజిపేట తిమ్మరాయినిపహాడ్ పాపయ్యపేట బీసీకాలని బోజర్వు మీదుగా గూడూరు వరకు నిత్యం వాహనాలు వెళ్లివస్తుంటాయి. నర్సంపేటకు వెళ్లేందుకు ఈ ప్రాంత వాసులకు ఈ రహదారే ఎంతో ముఖ్యం. అంతేగాక నర్సంపేట ఆర్టీసి డిపో నుండి పాపయ్యపేట బోజర్వు బస్సు సర్వీసు తమ సేవలను అందిస్తుంటుంది.

**-వేగంగా సాగుతున్న విస్తరణ పనులు....**

కాగా ఈ మార్గంలో రహదారి పనులు గత కొద్ది రోజుల నుండి వేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే జంగల్ కటింగ్ పూర్తి చేసి పలు చోట్ల పైప్‌లైన్లు కల్వార్టుల నిర్మాణం చేపట్టారు. అలాగే తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో రెండు వరుసల సీసీ రోడ్డును నిర్మించారు. ఇందులో భాగంగా రూ.11 కోట్లతో చంద్రుతండా వరకు 4 కిలో మీటర్లు మొదటి విడుతలో రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. మిగతా చోట్ల కంకర పోసే పనులు పూర్తి కావస్తున్నాయి. త్వరలోనే బీటీ నిర్మాణ పనులు చేపట్టనున్నారు.

**-త్వరలోనే గుండెంగ వరకు రోడ్డు విస్తరణ పనులు...**

**-ఏఈ సతీష్**

కాగా ఇట్టి రోడ్డు విస్తరణ పాపయ్యపేట, బీసీ కాలనీ, ధర్మతండా, పదహారుచింతల్‌తండా గూడూరు మండలం గుండెంగ వరకు మరో ఐదున్నర కిలో మీటర్లు చేపడుతామని ఆర్‌అండ్‌బి ఏఈ సతీష్ ప్రభాతవార్తతో పేర్కొన్నారు. ఇందుకోసం రూపాయలు 15 కోట్లు మంజూరి కానున్నాయన్నారు. ఇప్పటికే ప్రతిపాధనలు పంపించడం జరిగిందని త్వరలోనే మంజూరి అవుతాయన్నారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా చంద్రుతండా నుండి గుండెంగ వరకు పనులు యదావిధిగా సాగుతాయన్నారు.



**-ఎమ్మెల్యే దొంతికి రుణపడి ఉంటాం...**

**-బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్**

ఇచ్చిన మాటకు కట్టుబడి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నందున తాము ఎప్పటికి రుణపడి ఉంటామని బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్ అన్నారు. తిమ్మరాయినిపహాడ్ గ్రామం అంటేనే ఎమ్మెల్యేకు ప్రత్యేక అభిమానమన్నారు. గత ప్రభుత్వంలో రోడ్డు అభివృద్ధికి మొండి చేయి చూపారన్నారు. అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే సహకారంతో మండలంలో రోడ్ల నిర్మాణం మరమ్మత్తు పనులు వేగంగా సాగుతున్నందున ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.

## రైతు భరోసా పథకంలో ఎకరాకు 15వేలు ఇవ్వాలి

నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఎకరాకు రైతు భరోసా 15వేలు ఇవ్వాలని బీఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం రూరల్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 15వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయిన తర్వాత ఇప్పుడు ఎకరాకు 15వేలు ఇస్తామని రైతులను మోసం చేసిందని విమర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు రెండు సీజన్లు రైతు భరోసా ఇవ్వలేదని అట్టి పాత రైతు భరోసా రూపాయలు ఎకరాకు 15వేలు వెంటనే వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ 40వేల కోట్లు చెయ్యవలసి ఉండగా కేవలం 20 ఏళ్ల కోట్లు మాఫీ చేసి సగం మంది రైతులకు రుణమాఫీ చేయకుండా మోసం చేస్తుందని విమర్శించారు. అదేవిధంగా కౌలు రైతులకు రైతు భరోసా ద్వారా ఎకరాకు రూపాయలు 15వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు వారి గురించి ఏమి మాట్లాడటం లేదని విమర్శించారు. రైతులకు తప్పుడు హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, మోతె జైపాల్‌రెడ్డి, కోమల్ల గోపాల్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, మాజీ మండల పార్టీ అద్యక్షుడు మంచిక నర్సయ్య, మోటూరి రవి, కోడారి రవి, భూక్య వీరన్న, కడారి కుమారస్వామి, జర్పుల వీరన్న, కందుల రాజిరెడ్డి, అల్లి రవి, ప్రతి కుమారస్వామి, చుండు ప్రశాంత్, తుత్తురు రమేష్ తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు

**-బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ**

నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇలాంటి అక్రమ అరెస్టులతో మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని నడపలేరు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల, వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో అధికారంలోకి వచ్చిందన్నారు. నేడు రైతులను, రైతు కూలీలను, కౌలు రైతులను మోసం చేస్తున్నారన్నారు. రైతుల ఓట్ల కోసం రైతులకు అనేక హామీలు ఇచ్చి ఒక్క హామి నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రచేస్తుందన్నారు. రైతు భరోసాను ఎకరానికి 7500 సంవత్సరానికి 15000చొప్పున ఇస్తామని చెప్పి నేడు 12వేలు మాత్రమే ఇస్తామని తీర్మానం చేశారన్నారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి చేయలేదన్నారు. రైతులకురుణమాఫీ పూర్తి చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. రైతులకు పూర్తిగా రుణమాఫీ కాలేదన్నారు. ఇట్లా అన్ని రకాలుగా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజల్లో ఎండగడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, ఖానాపురం మాజీ ఎంపిపి వేముల ప్రకాష్‌రావు, నెక్కొండ నాయకులు న్యాయవాది కొర్ర రమేష్, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీనివాస్, సంపంగి సాలయ్య, వేణుముద్దల దేవేందర్‌రెడ్డి, నెక్కొండ ఖానాపురం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.






నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## పాఖాల తైబందికి సాగునీరు విడుదల

ఖానాపురం, జనవరి 5, ప్రభాతవార్త

రాష్ట్రంలోనే ధాన్యగారంగా పేరుగాంచిన రైతుల పాలిట కల్పవృక్షమైన పాఖాల సరస్సు రబి తైబందికి సాగునీరును నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం నీటిని విడుదల చేశారు. మొదటగా కట్టమైసమ్మకు పూజలు నిర్వహించారు. మండల నాయకులు, నియోజకవర్గ నాయకులతో కలిసి నీటి విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులందరు తక్కువ రోజుల పంట



లను మాత్రమే సాగు చేయాలని ఎక్కువ రోజుల పంటలను సాగు చేసినట్లయితే మే నెలలో వచ్చే అకాల వర్షాలకు రైతులు నష్టపోయే ప్రమాదం ఉంటుందని అన్నారు. పాఖాల సరస్సు చివరి ఆయకట్టు వరకు నీరందించే బాధ్యత మాదేనని అన్నారు. దేవాదుల పైప్‌లైన్ ద్వారా పది రోజుల నుండి మోటర్ల ద్వారా నీటిని పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. రైతులందరు అధికారులకు సహకరించాలని కోరారు. మొదటి ఆయకట్టు రైతులు నీటి వృదాను అరికట్టి చివరి ఆయకట్టు వరకు నీరందేలా నీటిని పొదుపుగా వాడుకోవాలని అన్నారు. 220 కోట్ల రూపాయలతో పాకాల చెరువు తూముల శాశ్వత నిర్మాణ మరమ్మత్తు పనులకు ప్రతిపాధనలు పంపించడం జరిగిందని అన్నారు. ఈ నిధులతో కాలువల మరమ్మత్తు పనులు కూడా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, డీసీసీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఐబీ డీ రమేష్, ఏఈ రమేష్, మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, మండల నాయకులు వెంకటప్రసాద్, వీరమనేని సాగర్‌రావుతో పాటు పాల్గొన్నారు.

## పాటిటెక్నిక్ లెక్చరర్స్ క్యాలెండర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త

పాలిటెక్నిక్ లెక్చర్ అసోసియేషన్(పీఎల్‌ఏ) అధ్యక్షులు అజ్మీర శ్రీనివాస్ ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నర్సంపేట, చుట్టు పక్కల ప్రాంతంలోని యువతకు సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చే లక్ష్యాన్ని చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, నర్సంపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కత్తి కిరణ్‌గౌడ్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరురు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళి పాల్గొన్నారు.



## అహింస ధర్మ ప్రచార అవగాహన ర్యాలీ

ఖమ్మం కల్చరల్ జనవరి 5 ప్రభాతవార్త:



ఖమ్మం పట్టణంలో ఆదివారం పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ స్టేడియం నుండి ముస్తాఫ్ నగర్ గోదాదేవి పిరమిడ్ వరకు అహింస ధర్మ ప్రచార అవగాహన ర్యాలీ జరిగింది . తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసిన ఆనంద్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు రాష్ట్రాల నుండి మరి నేషనల్ అధ్యక్షులు కట్ట రెడ్డి పాల్గొన్నారు . తెలుగు రాష్ట్రాల నుంచి పిరమిడ్ పార్టీ మాస్టర్లు రావడం జరిగింది . ఈ కార్యక్రమం చాలా అద్భుతంగా జరిగింది . ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ చింత అనిల్ కుమార్ , ఆంధ్రప్రదేశ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ , ఉత్తర తెలంగాణ ఇన్చార్జ్ అంజయ్య , మహిళా విభాగం ఉత్తర తెలంగాణ రజిత వాణి , పి ఎస్ ఎస్ ఎం ఖమ్మం అధ్యక్షురాలు , కాటేపల్లి శైలజ , నల్గొండ జిల్లా నుండి కర్నాటి రాంబాబు , అరవింద్ రెడ్డి , శ్రీనివాస్ , విజయ్ , పలువురు సభ్యులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజల్లో ఆత్మజ్ఞానాన్ని అహింసా సిద్ధాంతాన్ని శాఖాహారాన్ని అవగాహన చేయడం . ఆత్మజ్ఞానం పరిపాలకులు అయిన నాడే ప్రజలకు సుపరిపాలన అందించడం జరుగుతుందని అనే ఉద్దేశంతో అవగాహన చేయడం కోసం ఈ కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు .

## జానపద గాయకుడు పేరం నవీన్ కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అందజేత

ఖమ్మం కల్చరల్ జనవరి 5 ప్రభాతవార్త:




జానపద గాయకుడు పేరం నవీన్ కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స ను అందజేశారు. ఆదివారం ఖమ్మం భక్త రామదాస్ క్షేత్రం లో జయహో జానపదం పల్లె పాటల జానపద హంగామా కార్యక్రమంలో ఆరు గంటలపాటు నిర్విరామం గా పాటలు పాడి రికార్డు సాధించారు. సభకు ముందుగానే జ్యోతి ప్రజ్వలన చేశాటి ఈ కార్యక్రమానికి హిందుస్థాన్ కళా కేంద్రం చైర్మన్ మాచర్ల నవీన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ లావుడియా జీవన్ లాల్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాంద్ర వినోద రావు, సినీ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ పి ఎస్ వాసు, సినీ దర్శకులు బన్నీ యశ్వంత్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, శ్రీరామదాసు ఫే అండ్ సినీ నటి అక్షయ రూమీ, జి రవీందర్ నగేష్ మొగిలి గుణకర్, వనపర్తి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రికారంగంలో వార్త పత్రిక ఒక బ్రాండ్

**-వార్త జాతీయ దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో దుమ్ముగూడెం తహసిల్దార్, సీఐ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




పత్రిక రంగంలో వార్త జాతీయ దినపత్రిక ఒక బ్రాండ్గా నిలిచిందని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి వార్త దినపత్రిక ఎన్నో సంవత్సరాలుగా పత్రిక రంగంలో సేవలు అందిస్తూ ప్రజల హృదయాల్లో నిలిచిందని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్కుమార్, సీఐ బొడ్డు అశోక్కుమార్లు అన్నారు. వార్త జాతీయ దినపత్రికకు సంబంధించి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను శనివారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్త దినపత్రిక యాజమాన్యానికి స్థానిక రిపోర్టర్లు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో పలు అంశాలను వెలికి తీసి ప్రజల శ్రేయస్సు కోసం నిత్యం అనేక వార్తలు ప్రచురిస్తూ నిజాన్ని నిర్భయంగా ప్రచురించడంలో వార్త పత్రిక పేరుగాంచిందని, వార్త పత్రిక దినదినాభివృద్ధి చెందాలని సమాజంలో నాలుగవ స్థంభంగా నిలిచిన పత్రిక రంగంలో మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. పలువురు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, దుమ్ముగూడెం ఎస్సైలు వెంకటప్పయ్య, గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయ చైర్మన్ డా.సుదర్శన్‌రావుకు ఘనసన్మానం

**-సన్మానించిన ఐఎంఏ, బీసీ ఐక్యవేదిక సభ్యులు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ఫారెస్టు చెక్‌పోస్టు సమీపంలో గల అభయాంజనేయ స్వామి వారి దేవాలయ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన డా.జీ.వీ.వీ.సుదర్శన్‌రావు, డా.జయభారతి దంపతులను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సమక్షంలోఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, బీసీ ఐక్య వేదిక సభ్యులు ఘనంగా సన్మానించారు. నిర్మలత్వం, ఆధ్యాత్మికత్వం, సమయస్ఫూర్తి, సేవాభావం కలిగిన డా.సుదర్శన్‌రావుకు ఈ పదవి వరించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ సభ్యులు డా.ఎస్.ఎల్.కాంతారావు, డా.ఏ.రమేష్ చంద్ర, డా.నీలిమ, డా.ఏ.మోహన్ రావు, డా.రామకృష్ణ,డా.సంతోష్, డా.భరణి, డా.రాజశేఖర్‌రెడ్డి, డా.రాజేందర్‌ప్రసాద్, డా.శ్రీక్రాంతి, డా.గీతాపావని, డా.ఏ.లోకేష్, డా.శ్రీకాంత్‌రెడ్డి, డా.నీరజరెడ్డి, డా.పవన్‌రెడ్డి, డా.పీ. విజయరావు, డా.ఎల్.సురేష్‌కుమార్, డా.కోటిరెడ్డి, డా.పుల్లయ్య, డా.నారాయణ, డా.అజిత్‌రెడ్డి, డా.కైలాస్‌మోహన్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బీసీ ఐక్య వేదిక నాయకులు కో. కన్వీనర్‌లు తాళ్ల రవికుమార్,కడియం రామాచారి, బండారు నాగేశ్వరరావు,అనుగోజు నరసింహాచారి, మేకల మల్లుబాబు యాదవ్,శాంతారావు, ఏకుల రామచంద్రయ్య, గండేపల్లి హనుమంతరావు, యర్రంశెట్టి నరసింహారావు, ఇజ్జడ రాంప్రసాద్, దనేకుల శ్రీనివాసరావు వెంకటరమణ, రమణయ్య, చల్లంగి దత్తాత్రేయ, సీతారాం, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నెహ్రూకప్ విజేత కేఎన్‌ఆర్ లెవెన్ భద్రాచలం జట్టు

**-నెహ్రూ కప్ నిర్వాహకులు అభినందనీయులు**

**-తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో 29 సంవత్సరాల పాటు నెహ్రూ కప్ పోటీలు నిర్వహించటం అభినందనీయమని నెహ్రూ కప్ నిర్వాహకులను తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య అభినందించారు. స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నెహ్రూ కప్ ముగింపు వేడుకలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి,వాతాడి దుర్గా అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇటువంటి క్రికెట్ పోటీల నిర్వహణ ద్వారా ఎందరో యువ క్రికెట్ క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదాన అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నెహ్రూ క్రికెట్ టోర్నమెంట్‌ను నిరాటంకంగా నిర్వహించాలని, ఇందుకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. నెహ్రూ కప్ లో విజేతగా నిలిచిన కేఎన్ఆర్ భద్రాచలం జట్టుకు విన్నర్స్ ట్రోఫీని, రన్నర్స్ గా నిలిచిన డార్క్ లేవన్ కొత్తగూడెం జట్టుకు రన్నర్స్ ట్రోఫీ ని ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు సభ్యులు వల్లూరు పల్లి వంశీ, డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల తరఫున హర్షిణి , లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల తరఫున మాగంటి సూర్య, టోర్నమెంట్ గౌరవ సలహాదారులు ఎస్ కే అజీమ్, కే ఎన్ ఆర్ మార్ట్ నాగరాజు, పట్టణ ప్రముఖులు గోళ్ల భూపతిరావు, తాళ్లపూడి రాము, రంగారెడ్డి, జియో రామకృష్ణ, తోటమల్ల సురేష్ బాబు, బాచినేని రామకృష్ణ, లెక్చరర్ కామేశ్వరరావు, తమ్మళ్ల వెంకటేశ్వర రావు, అధ్యక్షులు శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్మలూరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్ కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, సభ్యులు బాలమురళీ కృష్ణ, సుంకర శేషుబాబు, సీతారామరాజు,ఉదయ్, విద్యా సాగర్, బిక్షం రావ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్. జయ మాధురి, కూచిపూడి నాట్య బృందంతో కార్యక్రమం సందడిగా సాగింది.

## అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణం మీదగా అక్రమంగా పశువులను తరలిస్తుండగా బ్రిడ్జి పాయింట్‌లో ఉన్న చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ... కూనవరం మండలం పరిధిలో గల వీఆర్‌పురం నుంచి సూజాతనగర్‌కు అక్రమంగా తరలిస్తున్న 2 గేదెలు, 6 దున్నపోతులు,1 పెయ్య దూడలు, 1 దున్నపోతు పిల్లలతో కలిపి ఇలా మొత్తం రెండు బొలెరో వాహనాలలో 10 పశువులను తరలిస్తుండగా భద్రాచలం చెక్‌పోస్టు వద్ద పట్టణ పోలీసులు పట్టుకున్నారు. అనంతరం పశువులను తరలిస్తున్న 5 వ్యక్తుల పై కేసు నమోదు చేసి, పట్టుబడిన పశువులను పాల్వంచలో గల గోశాలకు తరలించినట్లు టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి తెలిపారు.

## రామయ్య విహరించే హంస వాహనం ట్రయల్ రన్ విజయవంతం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ఈ నెల 9వ తేదీన జరగబోయే ప్రధాన ఘట్టం తెప్పోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవంలో శ్రీస్వామి వారి తెప్ప(హంసవాహనం)పై ఆశీనులు అయ్యి గోదావరి నదిలో విహరించనున్నారు. ఈ నేపథ్యంలో తెప్ప ఏర్పాటు పనులు పూర్తి అవ్వగా పలు శాఖల అధికారులు తెప్పోత్సవం కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా ఆదివారం ట్రయల్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించి సమీక్షించారు. ట్రయల్ రన్‌లో ఎటువంటి సమస్యలు తలెత్తకపోవడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రరాజు, సీఐలు సంజీవరావు, నాగరాజురెడ్డి, ఇరిగేషన్ డీఈ ప్రసాద్ పాల్గొన్నారు.

## గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## గోటి తలంబ్రాలకై వడ్ల పూజ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

ఈ సంవత్సరం జరిగే భద్రాచలం శ్రీసీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి గోటి తలంబ్రాలకు తయారు చేయటానికి శ్రీ లక్ష్మీ బాలాజీ సేవ సమితి ఖమ్మం సభ్యులు ఆదివారం వడ్లు పూజ దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి చైర్మన్ వడ్డే లక్ష్మీ మాట్లాడుతూ .. ఈ గోటి తలంబ్రాలు తయారు చేసి ఇవ్వటం చాలా ఆనందంగా వుందని, సేవ సమితి సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటూ రెండు తెలుగు రాష్ట్రాల్లో వున్న భక్తులకు వడ్లు ఇచ్చి గోటి తలంబ్రాలు తయారు చేయటానికి ఇచ్చి మళ్ళీ వలిచి ఆలయ అధికారులు కు అందచేయటం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సమితి కమిటీ సభ్యులు వెంకటరమణ.జుపూర్ణ చంద్ర శేఖర్,వెంకటేశ్వర్లు, వి.తులసి, సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పరుశురామవతారంలో పరవశింపజేసిన రామయ్య





-పులకరింపినజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

-నేడు నిజరూపాలంకారంలో స్వామి వారి దర్శనం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం శ్రీస్వామి వారు శ్రీమహావిష్ణువు దశావతారాల్లోని ఆరవ అవతారమైన పరుశురామవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మొదటగా అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలావు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల దర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు స్వామి వారికి నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు పరుశురామావతారం విశిష్టతను వివరించారు. శ్రీమహావిష్ణువు జమదగ్ని అనే మహర్షికి కొడుకుగా జన్మించి పరుశురాముడు (భార్గవరాముడు) అని పిలువబడుతూ దుష్టుడైన కార్తవీర్యార్జునుని, దుర్మార్గులైన రాజులను ఇరవైఒక్కమారు దండెత్తి సంహరించాడు. ధర్మాన్ని స్థాపించాడు. శుక్రగ్రహ బాధలున్నవారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభఫలితాలను పొందుతారని వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు.

-పులకరింపినజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను పులకరింపజేశారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంటల వరకు భద్రాచలంకు చెందిన కే.నరసింహారావుచే హనుమాన్ చాలీసా పారాయణం, 2 గంటల నుంచి 4 గంటల వరకు తాడేపల్లిగూడెంకు చెందిన బాలసుందరం చే శ్రీకృష్ణ లీలలు -హరికథ, సాయంత్రం 5 గంటల నుంచి 5.30 గంటల వరకు వేములవాడకు చెందిన పొలాస వినయకృష్ణచే వయొలిన్ కార్యక్రమం, 5.30 గంటల నుంచి 6 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన అనఘా చల్లా ఆధ్వర్యంలో కర్ణాటక సంగీతం, 6గంటల నుంచి 6.30 గంటల వరకు కాప్రాకు చెందిన శాంకరి నాట్యస్థల్ ఆధ్వర్యంలో విజయపల్లిచే కూచిపూడి నృత్య ప్రదర్శన, 6.30 నుంచి 7 గంటల వరకు సికింద్రాబాద్‌కు చెందిన మాతృశ్రీ కళానిలయం ఆధ్వర్యంలో ఎస్.వి.ఎస్.మాధవిచే కూచిపూడి నృత్యప్రదర్శన, 7 గంటల నుంచి 8 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన ఎస్.పార్థసారధిచే భక్తి సంగీతం, 8 గంటల నుంచి 8.30 వరకు హైద్రాబాద్‌కు చెందిన నండూరి శారదచే కూచిపూడి నృత్యప్రదర్శన, 8.30 నుంచి 9 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన నాట్యమయూర నుంచి మద్దాలి సౌందర్యకౌశిక్‌చే కూచిపూడి నృత్యప్రదర్శన, 9 గంటల నుంచి 11 గంటల వరకు వినాయక నాట్య మండలి (సురభి) ఆధ్వర్యంలో శ్రీకృష్ణ తులాభారం -నాటకం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులు కన్నులారా వరవశించారు.

-నేడు నిజరూపావతారంలో స్వామి వారి దర్శనం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు సోమవారం శ్రీమహావిష్ణువు అవతారాలలో ఏడవ అవతారమైన నిజరూపావతారం (శ్రీరామావతారం)లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. లోకకంటకులైన రావణ కుంభకర్ణాది రాక్షసులను సంహరించడానికై దశరథుని కుమారునిగా శ్రీమన్నారాయణుడు ధరించిన అవతారం శ్రీరామావతారం. వ్యక్తిగత సౌఖ్యాలకన్నా ధర్మాచరణయే ఉత్తమమైనదనిఅదే శాశ్వతమైనదని భావించి, పరిపూర్ణమైన మానవుడు ఎలా వుండాలో ఆచరించి చూపించిన ఆదర్శపురుషుడు, మర్యాదా పురుషోత్తముడు, మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. సూర్యగ్రహ బాధలున్నవారు రామావతారాన్ని దర్శించడం వలన ఆ బాధల నుంచి విముక్తిని పొందుతారని వేదపండితుల ఉవాచ.

# ట్రైబల్ మ్యూజియం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త : ట్రైబల్ మ్యూజియం అభివృద్ధి కొరకు జరుగుతున్న పనులు ముగింపు దశకు వస్తున్నందున పర్యాటకులకు ఇబ్బందులు కలగకుండా పనికిరాని వస్తువులేవి ఉంచకుండా మ్యూజియంను సర్వ సుందరంగా పర్యాటకులు ఆకట్టుకునేలా సిద్ధం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియంలో జరుగుతున్న పనులు మరియు వివిధ కళాఖండాలు సక్రమంగా అమర్చినవి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూజియం చుట్టూ ఉన్న వెదురుతో తయారుచేసిన దడిని మళ్లీ కలర్ తో అందంగా తీర్చిదిద్దాలని, పర్యాటకులు గిరిజన మహిళలు మరియు పురుషులు సాంప్రదాయక దుస్తులు వేసుకొని ఫోటోలు దిగడానికి ప్రత్యేకంగా మనిషి రూపంలో ప్రతిమను




మ్యూజియం లోపల అమర్చాలని, లోపల ఉన్న ఖాళీ ప్రదేశంలో పర్యాటకులు గిరిజన సంప్రదాయానికి సంబంధించిన వచ్చబొట్లు గోరింటాకులు మరియు సరదాగా ఫోటోలు దిగడానికి ఏర్పాట్లు చేయాలని, ఖాళీగా ఉన్న గోడల పైన పాతకాలపు గిరిజనులకు సంబంధించిన పెయింటింగ్ బొమ్మలు వేయించాలని అన్నారు. మ్యూజియంలో అమర్చిన గిరిజన కల్చర్ కు సంబంధించిన వస్తువుల అరలలో వాటికి సంబంధించిన పేర్లు మరియు చరిత్ర రాసి పర్యాటకులకు కనిపించే విధంగా డిజైన్ చేయాలని అన్నారు. మ్యూజియం ప్రారంభోత్సవ సమయం దగ్గరపడుతున్నందున మ్యూజియం పరిసరాలు మ్యూజియం లోపల పూర్తిగా శుభ్రం చేయించాలని అన్నారు. సెల్ఫీ పాయింట్లు పరిశీలించి పర్యాటకులు సెల్ఫీ తీసుకునేలా చుట్టూ విద్యుత్ దీపాలతో అలంకరించాలని, స్వాగత ద్వారం దగ్గర నుండి మ్యూజియం వరకు తాటి మట్టలు అందంగా తయారు చేసి విద్యుత్ దీపాలు అలంకరించాలని అన్నారు. పాతకాలపు నివాస గృహాలు పూర్తయినందున అందమైన గిరిజనులకు సంబంధించిన కళాఖండాలు చిత్రీకరించాలని అన్నారు. ఈనెల 7వ తేదీ నుండి సన్నాహక రివర్స్ ఉత్సవాలకు సంబంధించి కల్చరల్ ప్రోగ్రామ్స్ నడుస్తున్నందున గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో ఉండే బాలబాలికలతో గిరిజనుల కల్చర్ కు సంబంధించిన ఆటపాటలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనుకున్న సమయం కంటే ముందుగానే మ్యూజియమును తయారు చేయడంలో శ్రద్ధ చూపినందుకు అధికారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ సి ఎం ఓ రమణయ్య, డి ఈ హరీష్, ఏపీఓ పవర్ ఏఈ మునీర్ పాషా, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి పాల్గొన్నారు.



# ఆర్గానిక్ మేళాను ప్రారంభించిన మేయర్

ఖమ్మం కార్పొరేషన్ జనవరి 5 ప్రభాతవార్త

నగరపాలక సంస్థ ఇంటిగ్రేటెడ్ మార్కెట్( వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్) నందు గ్రామ భారతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి నఆర్గానిక్ మేళా ను ఆదివారం ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఖమ్మం లో ఈ మేళా ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉభయ రాష్ట్రాల రైతులు సేంద్రీయ పద్ధతిలో పండించినటు వంటి ఆర్గానిక్ పంటలను ఉత్పత్తును ఈస్టాల్స్ లో పెట్టి అమ్ముకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో పురుగుల మందులు వేసి పండించిన పంటలే ఎక్కువగా మార్కెట్లో అందుబాటులో ఉంటు న్నాయని వాటిని వినియోగించుకొని అనారోగ్యంకి గురి అవుతు న్నామనిఅన్నారు. ఖమ్మం నగర ప్రజ లఆరోగ్యం దృష్ట్యా ఈ ఆర్గానిక్ పంటలను ప్రజలు ఆదరిస్తే నెలకు మూడుసార్లు స్టాళ్లను ఏర్పాటు చేయటం జరుగుతుందని మేయర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నల్లమల వెంకటేశ్వరరావు, కుతుంబాక మాధవి, నరేంద్ర స్వరూప్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నికులాలకు ప్రాధాన్యత

- మణుగూరు పెరిక పురగిరి క్షత్రియసంఘం ఆత్మీయసమ్మేళనంలో ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 05




రాష్ట్రప్రభుత్వం అన్ని కులాలకు ప్రాధాన్యతనిస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు అర్బన్‌పార్కులో మండల పెరిక పురగిరి క్షత్రియసంఘం ఆత్మీయసమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మీఅందరి ఆశీస్సుల వలన భారీమెజార్టీతో పినపాక ఎమ్మెల్యేగా గెలుపొందానని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతిఒక్కటి అమలుచేస్తామని అన్నారు. నిరుపేదలకు రాష్ట్రప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తానన్నారు. ఇంత ఘనంగా ఆత్మీయసమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్న పెరిక సంఘం కుటుంబసభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గోపాలకృష్ణ, డాక్టర్ మధుసూదన్‌రావు, డాక్టర్ బుగ్గం రామకృష్ణ, డాక్టర్ వీరశేఖర్, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జీఎంను కలిసిన టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 05



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను స్థానిక జీఎం కార్యాలయంలో ఆదివారం ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కవిటీ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపారు. ఈ కార్యక్రమంలో ఇజ్రాయిల్, బంగారి పవన్‌కుమార్, మస్తాన్, ముఖేష్, మురళీకృష్ణ, ఇమ్రాన్, నరేష్, వినయ్‌కుమార్, ఎల్.శంకరయ్య, రమేష్‌బాబు, బి.రమేష్, సుధాకర్ యాదవ్, వినోద్, వినయ్‌కుమార్, శ్రీనివాస్, రేవన్ తదితరులు పాల్గొన్నారు.

## 7న తహాశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా

మరిపెడ,జనవరి5,ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7న తహాశీల్దారు కార్యాలయం ముందు జరిగే ధర్నాకు లబ్ధిదారులు వ్యక్తిగత ధరఖాస్తులతో తరలిరావాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని ఐదు వార్డులలో సిపిఐ(ఎం) బృందం సర్వే నిర్వహించామని తెలిపారు. మండలంలోని వీరారాం, తాళ్లఊకల్, ఉల్లెపల్లి తదితర గ్రామాల్లో దళితులకు పట్టాలు ఇచ్చి అట్టి భూమి ఎక్కడ ఉందో ఇంతవరకు ప్రభుత్వాలు చూపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో ప్రజలు గ్యాస్, విద్యుత్, ఆసరా పెన్షన్లు, కౌలు రైతులు ధరకాస్తులు చేసుకొని సంవత్సరం గడుస్తున్నా వాటికి ఇంతవరకు మోక్షం లేదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటిలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని ఏ ఒక్కరికి సరైన లబ్ధి చేకూరడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గండగాని మధుసూదన్, బాణాల రాజన్న, జిన్న లచ్చయ్య, కొండ ఉప్పలయ్య, నవీన్, వెంకన్న, ఉప్పలయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శబరి బయలుదేరిన అయ్యప్పస్వాములు

మహబూబాబాద్ టౌన్,జనవరి5,ప్రభాతవార్త:



గత 45రోజులుగా కఠిన దీక్ష చేపట్టి అయ్యప్ప మాల ధరించిన నాళ్ల లక్ష్మినర్సింహారావు ఆదివారం పట్టణంలోని స్థానిక అయ్యప్ప ఆలయంలో ఇరుముడిధారణ చేశారు. ఇరుముడి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వాములతో కలసి శబరి బయలుదేరి వెళ్లారు. శబరి వెళ్తున్న వారిలో స్వాములు భీముడు, నాగమల్లు, సురేష్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దస్రు, హరికృష్ణ, భాషా, నరేందర్, శంకర్‌లు ఉన్నారు.

## పీకేఓసీ-4 ఆఫ్లోడింగ్ కంపెనీలో ప్రమాదంపై విచారణ జరపాలి

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ**

**బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 05 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-4 ఆఫ్లోడింగ్ కంపెనీలో జరిగిన ప్రమాదంపై వెంటనే సింగరేణి యాజమాన్యం విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ఓసీ-4లో ఆఫ్లోడింగ్ పనులు నిర్వహిస్తున్న దుర్గా కంపెనీలో పనిచేస్తున్న కార్మికుడు ప్రమాదంలో గాయపడ్డాడని, సింగరేణి యాజమాన్యానికి కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా ప్రమాదంలో గాయపడిన కార్మికున్ని భద్రాచలంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సింగరేణి అధికారులకు అక్కడ పనిచేస్తున్న సూపర్వైజర్లకు ప్రమాదవివరాలు తెలియపరచాలని అయినప్పటికీ ఏఒక్కరికీ సమాచారం ఇవ్వకుండా గాయపడిన కార్మికున్ని దొంగచాటుగా ఆస్పత్రికి తరలించారని అన్నారు. ప్రమాదంలో గాయపడిన కార్మికునికి రెండు కాళ్లు విరిగాయని, అతనికి మెరుగైన వైద్యాన్ని కార్పోరేట్ హాస్పటల్‌లో అందించాలన్నారు. ఈ ప్రమాదంపై సింగరేణి సంస్థ యాజమాన్యం వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే

అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త, జనవరి 05:



అశ్వాపురం మండల కేంద్రంలోని డీసీసీబీ బ్యాంక్ వెనుక గల భూమి లో బంజారాల కుల దైవమైన శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవా లాల్ మహారాజ్ కీ మరియు మేరమ్మ భవాని కి గద్దెల నిర్మాణము కార్యక్రమములో భాగంగా భూమి పూజాకార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఓరుగంటి రమేష్,మరియు సేవా లాల్ సేన ధర్మజాగరణ అధ్యక్షులు దారవాత్ సక్రు సాదు,అశ్వాపురం మండల సేన అధ్యక్షులు గుగులోత్ మోహన్ నాయక్ ,సేవా లాల్ సేన మండల అడ్వైజరీ కమిటీ అధ్యక్షులు గుగులోత్ వీరాస్వామి,పాడ్య కేశవ, మణుగూరు మండల సేవా లాల్ సేన మహిళ అధ్యక్షురాలు ఇస్లావత్ ద్వాలి, సేవా లాల్ సేన మణుగూరు మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పినపాక ప్రభాత వార్త, జనవరి 5.



మండలంలోని ఇ బయ్యారం ఉన్నత పాఠశాలలో 2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల విద్యా పూర్తయిన తర్వాత ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. నేను చాలా గొప్పదని ప్రతి మనిషికి ప్రతి సందర్భంలో వారి జీవితంలో ఒక మంచి స్నేహితుల అవసరం అని గుర్తు చేశారు.పదవ తరగతి పూర్తి చేసి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా త్వరలో మరో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు తెలియజేశారు.

## రాష్ట్ర పీసీసీ అధ్యక్షులుని మర్యాద పూర్వకంగా కలిసిన విజయ్ గాంధీ

బూర్గంపహాడ్ ,జనవరి 5, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నీ నియోజకవర్గం యువజన నాయకులు బట్ట విజయ గాంధీ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నల్గొండనాగార్జున సాగర్ వేదికగా జరిగిన ఓ కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు . పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు.



# తొర్రూరు వార్త

## మృతురాలును సిపిఐ నాయకుల పరామర్శ

నెల్లికుదురు,జనవరి 5, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన సిపిఐ మండల నాయకులు,మహబాద్ సిపిఐ కార్యాలయ సిబ్బంది గుండోజు రమేష్ సతీమణి గుండోజు అరుణ మృతిచెందగా,ఆదివారం సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారధి, నియోజకవర్గ కార్యదర్శి అజయ్ సారధిరెడ్డిలు మృతురాలు భౌతికాయాన్ని మండల కేంద్రంలో సందర్శించి నివాళ్ళర్పించి,కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో వారివెంట బైస స్వామి,చిర్ర వెంకన్న, పెరుగు కుమార్, నవీన్,రవి, మహామూద్, అనీష్, విజయ్,అనీల్,బైరగోని రమేష్‌లతోపాటు మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిలిపివేత

తొర్రూరు,జనవరి 5, ప్రభాతవార్త



తొర్రూరు పిఏసిఎస్ పరిధిలోని సోమారం, గంట్లగుంట, గుర్తురు,మాటేడు వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన వరిధాన్యంను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసినందున ఆదివారం నుండి నిలిపివేసినట్లు జిల్లా సహకార సొసైటీ ఆడిటర్ అనంద్‌బాబు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....అయా గ్రామాల వరిదాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యంను చివరి గింజవరకు కొనుగోలు చేయడంతోపాటు, మిల్లులకు తరలింపుతో రైతులకు ఒక్క కిలోకూడ కట్ కాకుండా మద్దతు ధరతోపాటు బొనస్‌కై,ట్యాబ్ ఎంట్రీ,ట్రక్ చిట్‌ల నమోదు చేయడం జరిగిందన్నారు.తొర్రూరు పిఏసిఎస్ పరిధిలోని 28 కొనుగోలు కేంద్రాల్లో 24పూర్తిగా నిలిపివేయగా,కేవలం 4మాత్రమే కొనసాగుతున్నాయన్నారు. కొనుగోలు విజయవంతంగా పూర్తి చేయడానికి సహకరించిన డిసిఓ, డిసిఎస్ఓ, డిఎంలతోపాటు కేంద్రం నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మండల మైనార్టీ కమిటీ ఎన్నిక

నర్సింహులపేట,జనవరి 5, ప్రభాతవార్త

మండల ముస్లీం మైనార్టీ కమిటీ ఎన్నికను మండల కేంద్రంలోని జామా మసీదులో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ముస్లీం మండల అధ్యక్షులుగా మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన మహబూబాఖాన్,ఉపాద్యక్షులుగా అమీర్‌పాష,కార్యదర్శిగా అన్వర్,ప్రధాన కార్యదర్శులుగా అప్జల్,ఎండి ఖాదర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వివిద గ్రామాల ముస్లీం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కండ్లకు గంతలతో సివిల్ సప్లై గోదాం ముందు హమాలీల దీక్షలు

చౌటుప్పల్, జనవరి 5 ప్రభాతవార్త




తెలంగాణ సివిల్ సప్లై శాఖలో హమాలీ కార్మికులకు గత ఏడాది ఒప్పందం ప్రకారంగా పెంచిన ధరలకు సంబంధించిన జిఓను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక దీక్షలు ఆదివారం నాటికి ఐదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా హమాలీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనగా తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకరయ్య మాట్లాడుతూ గత ఐదు రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదన్నారు. ఒప్పందం ప్రకారం 2024 ఆగస్టు నెలలో సివిల్ సప్లై హమాలీలు రాష్ట్ర కమిషనర్‌తో కుదుర్చుకున్న రేట్ల ఒప్పంద జిఓను విడుదల చేయడంలో జాప్యం చేస్తున్నారని, తక్షణం జిఓను విడుదల చేయాలని, అదే విధంగా క్వింటాకు రూ.26 నుంచి రూ.29 పెరిగిన ధరలను 2024 నుంచి అమలు చేస్తూ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో నిరవధిక దీక్షలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు టంగుటూరి రాములు, కోశాధికారి ఎం.డి. రేహనమాన్, సివిల్ సప్లై హమాలీ కార్మికులు పాపగల్ల శంకరయ్య, బోదుల యాదయ్య, కొక్కు సైదులు, ఆరుట్ల నరేష్, ఇరిగి సంజీవ, కొరగోని ఈశ్వర్, బోదుల లింగస్వామి, కెమల్లయ్య, కొరగోని శ్రీకాంత్, పాపగల్ల లింగస్వామి, కె.నర్సింహ, కాసోజు వెంకటయ్య, స్వామి, ఎ.బాబు, శంకరయ్య, స్వీపర్ ధనమ్మ తదితరులున్నారు.

# వైద్య ఆరోగ్య శాఖలో 'బడుగు' సేవలు ఎనలేనివి

చౌటుప్పల్, జనవరి 5 ప్రభాతవార్త



వైద్య ఆరోగ్య శాఖలో గత 39 ఏళ్ళ సుదీర్ఘ కాలం పాటు పేద ప్రజలకు సేవ చేయడంతో పాటు అటు ప్రభుత్వానికి, ప్రజలుకు మధ్య ఉన్నతమైన సేవలు అందించి ప్రశంసలు పొంది నేడు పదవీ విరమణ పొందిన బడుగు శ్రీరాములును తండపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1986-87 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా సత్కరించారు. బడుగు శ్రీరాములు దంపతులను దృశ్యమాలతో సత్కరించి సన్మాన పత్రాన్ని అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంకిత భావంతో హృదయపూర్వకంగా పనిచేసే ఉద్యోగులను ప్రజలు తమ గుండెల్లో పెట్టుకుంటారని, అలాంటి కోవలోనే నేడు ఉన్నత మైన సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన శ్రీరాములును అభినందించారు. ఈ కార్యక్రమంలో ముటుకుల్లోజు పాండురంగాచారి, పద్మశాలి సంఘం అధ్యక్షులు బడుగు యాదగిరి, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు బడుగు అంజయ్య, శివభక్త మార్కండేయ స్వామి దేవాలయ ధర్మకర్త బడుగు లక్ష్మయ్య, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు నిమ్మల యాదగిరి, కన్వీనర్ సత్తయ్య, సలహాదారులు ముటుకుల్లోజు అశోక్‌కుమార్, బడేటి అశోక్, బాలగోని వెంకటేశం, ఊదరి మోహన్, ఏనుగు కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, కందగట్ల ఆనంద్, బొప్పిడి పద్మ, ఎస్.సునిత, సుభాషిని, వనజ, విజిత, అజిత, జనాబాయి, రాణి, చిట్టిబాబు, శ్రీనివాస్, వెంకటేశం తదితరులున్నారు.

## ఇందిరా ఫెలోషిప్ వేడుకల్లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌనిక రమేష్‌గౌడ్

చౌటుప్పల్, జనవరి 5 ప్రభాతవార్త

శక్తి అభియాన్‌లో భాగమైన ఇందిరా ఫెలోషిప్ ఫెలోస్ ఆదివారం గాంధీ భవన్‌లో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ప్రస్తుత రాజకీయాల్లో మహిళలకు ప్రాతినిధ్యం పెంచాలన్న ఉద్దేశంతో రాహుల్‌గాంధీ ప్రత్యేకంగా ఈ ప్రోగ్రాంను ప్రారంభించగా జనాభాలో 50 శాతం ఉన్న మహిళలకు అన్ని రంగాల్లో, సామాజిక వనరులలో, విద్యా, ఉద్యోగాల్లో ముఖ్యంగా రాజకీయాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో శిక్షణ, మార్గదర్శకత్వం ఇచ్చి వారికి రాజకీయ నాయకుల్లా అనుభవాలను పెంచాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాలను చేపట్టారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ తెలిపారు. ఈ సదస్సును జాతీయ ఇంచార్జీ మనీష్ ఆన్‌లైన్‌లో పాల్గొని పలు అంశాలపై వివరించారు. ఈ కార్యరమకంలో సీనియర్ ఉపాధ్యక్షులు కుమార్ మహిళలతో మాట్లాడారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని




మౌనిక రమేష్‌గౌడ్‌ని ఇంద్ర ఫశ్రీలోషిప్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ సౌజన్య, ఎస్.శివలాల్, తెలంగాణ రాష్ట్ర ఇందిరా ఫెలోషిప్ కో-ఆర్డినేటర్లు ప్రియాంక, విజయలక్ష్మీలు అభినందించి సత్కరించారు. ఇందిరా ఫెలోషిప్ రాష్ట్రంలో ఇంత మంది వెళ్లడానికి సహకరించిన పిపిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని నలు మూలల నుంచి ప్రతినిధులతో పాటు ఇందిరా ఫెలోషిప్ నాయకురాలు అస్మా, విజయ, సాత్విక, నిహారిక, రమణి పాల్గొన్నారు.

## మోతె మండల అభివృద్ధికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

మోతె,జనవరి5,ప్రభాతవార్త:

మోతె మండల అభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటానని స్థానిక శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతి అన్నారు.ఆదివారం మండలంలోని సర్వారం,రావికుంట తండా,రాందాసు తండా గ్రామాలలో నాలుగున్నర కోట్ల వ్యయంతో అంతర్గత రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి,మాజీ జడ్పీటీసిలు పి.పుల్లారావు,మాత్యనాయక్,నాయకులు మైనంపాటి గురవారెడ్డి,సామ చిన వెంకటరెడ్డి,మామిడి వెంకటేశ్వర్లు,పులి ఈదయ్యగౌడ్,మాజీ సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్యశిబిరం

మోతె,జనవరి5,ప్రభాతవార్త:



మోతె మండల పరిధిలోని హుస్సేనాబాద్ గ్రామంలో జిమ్ కిడ్నీ హాస్పిటల్‌వారిచే హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది.ఇట్టి వైద్య శిబిరంలో కిడ్నీ ప్రత్యేక వైద్యనిపుణులు డాక్టర్ సంతోష్ సుమారు 100మందికి ఆరోగ్య పరీక్షలు చేసి కిడ్నీ జబ్బులు ఉన్నవారిని గుర్తించి,వారికి ఉచిత మందులు అందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు నరేష్,దీప,శరణ్య,విద్యాసాగర్,రవితేజ, ప్రవీణ్‌కుమా ర్,శంకర్,యూత్ సభ్యులు నిమ్మల బుచ్చిలింగం,కొమ్ము వసం త్‌కుమార్,మహేష్,ఉమేష్,వీరయ్య,నాగమణి,గ్రామస్తులు నిమ్మరబోయిన లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

హుజూర్ నగర్ టౌన్, జనవరి 5, ప్రభాత వార్త:

సమాజంలో వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించి గౌరవించాలని మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కుక్కడపు రామ్మోహన్ రావు అన్నారు. ప్రతిభతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా దివ్యాంగులను కోరారు

## ముస్కు మధుసూదన్‌రెడ్డి ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చౌటుప్పల్, జనవరి 5 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సి పాలిటీలోని తంగడపల్లిలోని ముస్కు మధుసూదన్‌రెడ్డి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఆదివారం అలుమ్ని సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రారంభం నాటి నుంచి నేటి వరకు కళాశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై తమ కళాశాల రోజుల నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కళాశాల వ్యవస్థాపకుడు ముస్కు మధుసూదన్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ రాజు, వైస్ చైర్మన్ డా॥పి.శ్రీనివాస్‌రెడ్డి, ట్రస్టు సభ్యులు అనంతరెడ్డి, రాజేందర్, వసంత, ఫా ్యకల్టీస్ జడ ప్రసాద్, విజయరారి, నరేష్ తదితరులున్నారు.

# సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం



హుజూర్ నగర్ టౌన్, జనవరి 5, ప్రభాతవార్త :

జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల, కార్మికుల రైతుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తున్న కష్టజీవుల గొంతుక సిపిఎం పార్టీ అన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయుటకు పార్టీ నాయకులు, పట్టణ ప్రముఖులు సహకరించా లని పిలుపునిచ్చా రు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన ఉద్యోగాలు, ఉపాధి లేకనిరుద్యోగ యువత ఎదురు చూపులు చూస్తున్న పరిస్థితి ఉందన్నారు.కూలీలు, అసంఘటితరంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం చేయాలన్నారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాల తో కార్పొరేట్లకు దేశ సంపదను ఆదాని అంబానీ ల సర్కార్ లకు దోచిపెడుతున్నారని విమర్శిం చారు. పెట్రోల్,డీజిల్ నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలకు దుర్భర పరిస్థితు లు కల్పిస్తుందని విమర్శించారు నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్,మండల కమిటీ సభ్యులు తంగెళ్ళ వెంకట్ చంద్ర కొప్పుల నాగమ్మ, చందాల బిక్షం షేక్. ఖాసిం,పెన్నపు రెడ్డి వెంకటరెడ్డి, షేక్. సైదా మాదారి .నరసింహ చారి చికూరి. తిరపయ్య, తంగేళ్ల. గోపరాజు తదితరులు పాల్గొన్నారు

# 14 సంవత్సరాలు తల్లి





# పది సంవత్సరాలు కుమారుడు ఊడిగం

**-అందని జీతభత్యం**
**-జీతభత్యాలు అందిస్తారని ఎదురుచూపులు**
**-పట్టించుకోని సంబంధిత ప్రభుత్వ వైద్యశాఖ**
**-24 సంవత్సరాల్లో కేవలం 30వేల రూపాయలు అందిన వైనం**

ప్రభాతవార్త- నల్లబెల్లి:

నాడు సీతమ్మతల్లి 14 సంవత్సరాలు వనవాసం చేసిందని అష్టకష్టాలు పడిందని మన పురాణ ఇతిహాసాలు చెబుతూనే ఉన్నాయి. మనం వింటూనే ఉన్నాము. అలాగే ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో ఓ తల్లి తాత్కాలిక ఉద్యోగిగా సేవలందిస్తూ ఊడిగం చేసిన ప్రభుత్వం నుండి కేవలం జీతభత్యాము రూపేనా నెలకు ఒక్కంటికి రూ.500 రూపాయల చొప్పున మాత్రమే 60 నెలల జీతం అందాయి తప్ప మిగతా జీతభత్యాలు అందకపోగా గత పది సంవత్సరాల నుండి తన స్థానంలో ప్రాథమిక వైద్యశాలలో కాంటిజెంట్ వర్కర్‌గా తన కుమారుని పెట్టించి అతనితో సైతం ఊడిగం చేయించిన సంబంధిత ప్రభుత్వ వైద్య శాఖకు కనికరం లేకపోవడంపై ఊడిగం చేయించిన సంబంధిత ప్రభుత్వ వైద్య శాఖకు కనికరం లేకపోవడంపై ఆ బాధితులైన తల్లి కుమారుడు ప్రభాతవార్తతో మొరపెట్టుకున్న సంఘటన వరంగల్ జిల్లా నల్బఎల్లి మండలంలోని ప్రాథమిక వైద్య శాలలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం నల్లబెల్లి మండల కేంద్రంలోని 22 సెప్టెంబర్ 2000 సంవత్సరంలో ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల పనులు



ప్రారంభమయ్యాయి. అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి చొరవతో ఈ ప్రాథమిక వైద్యశాలలో వైద్య సేవలు అందించే కార్యక్రమం ప్రారంభమైంది. ఈ ప్రారంభ దశ నుండే కాంటిజెంట్ వర్కర్‌గా విధుల్లోకి చేరిన మండల కేంద్రానికి చెందిన ఓదెల విజయ్ ఏకదాటిగా 14 సంవత్సరాలుగా కాంటిజెంట్ వర్కర్‌గా విధులు కొనసాగించింది. ప్రభుత్వము నుండి అప్పటి నిబంధనల ప్రకారం నెలకు రూ. 500 చొప్పున జీతం అందించే విధంగా ఒప్పందం కుదిరినట్లు ఆ బాధితురాలు పేర్కొంది. తాను పనిచేసిన 14 సంవత్సరాలలో కేవలం 60 నెలలకు సంబంధించిన జీతం అడపాదడపగా సుమారు రూ. 30వేల రూపాయలు మాత్రమే అందాయని తాను పనిచేసిన మిగతా నెలల డబ్బులు రాకపోగా, తాత్కాలికంగా పనిచేస్తున్న నాకు పర్మినెంట్‌గా ప్రభుత్వ వైద్యశాలలో కొలువు దొరుకుతుందన్న ఆశ అడియాశలు అయ్యాయని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. మరో పక్క తనకు వయసు మీద పడుతుందని, భావించిన ఆ బాధితురాలు నాకు ప్రభుత్వ కొలువు రాకున్నా పర్వాలేదు. ఏదో ఒక్క రోజు మా కుమారుడికైనా ప్రభుత్వం కొలువు వస్తుందేమో అన్న ఆశతో గత పది సంవత్సరాల క్రితం తనకు బదులుగా తన కుమారుడు ఓదెల జగదీష్‌ను కాంటిజెంట్ వర్కర్‌గా విధుల్లోకి పంపించింది. అయినా ప్రభుత్వాలు మారిన తమ జీవితాలు మారలేదని, తాము నమ్ముకున్న కాంటిజెంట్ వర్కర్ పనికి సైతం సరియైన జీతం రాకపోవడం బాధాకరమని భాదిత తల్లి కుమారుడు ప్రభాతవార్తతో దీనంగా తమ బాధను వెళ్లబుచ్చుకున్నారు. ఓ పక్క ప్రభుత్వం గుర్తించకపోయినప్పటికీ మరో పక్క ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ వీరి ఇబ్బందులను సమస్యలను గుర్తించుకపోవడం బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. తల్లి 14 సంవత్సరాలు కుమారుడు 10 సంవత్సరాలుగా జీతం కోసం ఎదురు చూడడమే కాక ప్రాథమిక వైద్యశాలలో కాంటిటెంటర్గా ఊడిగం చేస్తూనే ఉన్నారు. పలుమార్లు సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు తమ సమస్యను విన్నవించుకున్నప్పటికి పట్టించుకునే నాథుడు కరువయ్యానని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెక్క ఆడితే కానీ డొక్కాడని కడు బీద కుటుంబంలో జీవనం కొనసాగిస్తున్న మాకు ఎంతో కొంత ఉపాధి రూపేనా అందుతుందని ఎదురు చూస్తున్న మాకు గత 24 సంవత్సరాలుగా నిరేశే మిగిలిందని బాధితులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వం తల్లికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న జీతాన్ని అందించడంతో పాటు తాత్కాలిక వర్కర్‌గా పనిచేస్తున్న కుమారుడికి పెండింగ్‌లో ఉన్న జీతాన్ని అందించడంతో పాటు ప్రభుత్వంలోని సంబంధిత శాఖలో ప్రభుత్వ కొలువు అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా వైద్యధికారితో పాటు జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే వారికి తగు న్యాయం జరిగేలా చూడాలని మండల కేంద్రం వాసులు ప్రభుత్వాన్ని కోరారు.

## పర్యాటక పటంలో కోటగుళ్ళు, గణపసముద్రానికి చోటు

**తెలంగాణ టూరిజం విడుదల చేసిన వీడియోలో స్థానం**
**ప్రపంచవ్యాప్తంగా ప్రచారం నిర్వహించనున్న పర్యాటకశాఖ**
**హర్షం వ్యక్తం చేసిన కోటగుళ్లు పరిరక్షణ కమిటీ**

గణపురం జనవరి5 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం పర్యటక శాఖ ఆధ్వర్యంలో పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రచారం కోసం చిత్రీకరించిన వీడియోలో జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు కాకతీయులు నిర్మించిన గణపసముద్రం సరస్సు మత్తడికి చోటు దక్కింది. ప్రభుత్వం మొదటిసారి పర్యాటక అందాలు, వారసత్వ కట్టడాలుగా పేరొందిన కాకతీయుల గణపురం కోటగుళ్లు, గణప సముద్రాలకు సముచిత స్థానం కల్పించింది. రామప్ప దేవాలయం, భూదాన్ పోచంపల్లి, యాదగిరిగుట్ట ఆలయం. పాండవుల గుట్ట, నాగార్జునసాగర్, జోడేఘాట్ లోయ, నల్లమల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, కిన్నెరసామి వైల్డ్ లైఫ్ సాంక్షురి, ప్రాజెక్టు కొమురం భీంప్రాజెక్టు, ఎస్సారెస్పీ(నందిపే), బ్యాక్ వాటర్స్ తెలంగాణ అవేట్స్యు వీడియో చిత్రంలో ఉండగా రాష్ట్రంలోని ముఖ్య పర్యటక ప్రాంతాల సరసన గణపురం కోటగుళ్లు (గణపేశ్వరాలయ సముదాయం), గణప సముద్రాలను వీడియో చిత్రంలో అవకాశం కల్పించారు. సుమారు నిమిషం నిడివి గల పర్యటకశాఖ ప్రచార వీడియోలో నిలిపి వాటి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పారు. పర్యటకశాఖ వెబ్ సైట్ లో పొందుపరిచారు. గత 18 సంవత్సరాలుగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో



ఆలయ నిర్వహణ కొనసాగుతుండగా ఎట్టకేలకు పర్యాటక పటంలో చోటు దక్కడం పట్ల కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ హర్షం వ్యక్తం చేసింది.

## చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైన ప్రభుత్వం నిషేధించిన్కచెనా మాంజాలు విక్రయించిన వినియోగించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో యువతి, యువకులు గాలిపటాలను ఎగరవేయడానికి సిద్ధమవుతున వేళ గాలి పటాల విక్రయదారులు 2చెనా మాంజాను విక్రయించడం జరుగుతొందని ఇందులో 2నెలాల్, నింథటిక్ దారాలతో తయారు చేసే ఈ 2చెనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరం కావడంతో పాటు పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ 2చెనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసుల అధ్వర్యంలో నిర్వహించిన తనీఖీల్లో సూమారు 2లక్షల 62వేల రూపాయల విలువైన 2చెనా మాంజాను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అలాగే కమిషనరేట్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో 2చెనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకొవడం జరుగుతొందని. ప్రధానం ప్రజలు సైతం 2చెనా మాంజా వినియోగం పట్ల దూరంగా వుంటూ ఎవరికి హాని కలగని సాధారణ దారంలో గాలిపటాలను ఎగురవేసుకోవాలని. అలాగే ఏవరైన 2చెనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## కనువిందు చేస్తున్న 200ఏళ్ల నాటి మర్రివృక్షం

**-దాదాపు ఎకరం స్థలంలో ఊడలతో విస్తరించింది**
**-పాతలింగాలలో ఉన్న పురాతన మర్రివృక్షం**

మహబూబాబాద్,జనవరి5,ప్రభాతవార్త:

ఇల్లందు నియోజకవర్గంలోని పాతలింగాల గ్రామ శివారులో ఉన్న చెరువు ప్రక్కన సుమారు 200 ఏళ్ల నాటి మర్రి వృక్షం దాదాపు ఎకరం స్థలంలో చెట్టుపై నుండి భారీ ఊడలతో విస్తరించి ఉండడంతో ప్రజలను ఆకట్టుకుంటుంది. చూట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, ఇతర జిల్లాల ప్రజలు ఈ మహావృక్షాన్ని తిలకించడానికి తరలి వస్తున్నారు. గ్రామస్థుల కథనం ప్రకారం గత 200ఏళ్ల క్రితం పాత లింగాల గ్రామానికి చెందిన పిరీమసాహెబ్ మృతిచెందడంతో అతన్ని గ్రామశివారులోని చెరువు ప్రక్కన సమాధి చేశారు. ఆ సమాధిపై చిన్న మొక్కగా ఏర్పడిన మర్రివృక్షం నేడు మహావృక్షంగా అవతరించిందని పూర్వికులు తెలిపినట్లు చెబుతున్నారు. మర్రివృక్షం కింద అనేకమంది బాటసారులు సేదతీరడానికి ఈ చెట్టుకింద కొద్దిసేపు ఆగుతారు. ఈ మర్రివృక్షంతో అనేకరకాల ఔషదాలు తయారవుతాయని నిపుణులు చెబుతున్నారు.



అంతేగాకుండా మర్రిచెట్టు కింద తమతమ దేవతలను నెలకొల్పి పూజలు నిర్వహిస్తుంటారు. ఈ చెట్టు విత్తనాలు ఎంత చిన్న రంధ్రంలో పడ్డా చెట్టు మొలుస్తుంది. ఈ చెట్టు కొమ్మలను ఆయుర్వేదంలో కూడా ఉపయోగిస్తారని చెబుతున్నారు. ఇటీవల కాలంలో వచ్చిన భారీ విపత్తుకు కూడా మర్రివృక్షం తట్టుకొని ధృడంగా ఉందని వారు అంటున్నారు. ఈ మర్రిచెట్టు ఉష్ణోగ్రత కలిగిన ప్రాంతాల్లో కూడా బ్రతికే అవకాశం ఉంటుంది. ఈ మర్రి వృక్షం చూపరలను ఎంతగానో ఆకట్టుకుంటుంది.

**-మరిచెట్టు ఉపయోగాలు:**

ఈ చెట్టు యాంటిఇన్ఫ్లమ్మెటరి వాపు, నొప్పి, ఎరుదనం తొలగిపోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అనాల్జెసిక్ లక్షణాల కోసం కూడా ఉపయోగపడుతుంది. అర్ధరైటిస్ వంటి వ్యాదుల వలన కలిగే వాపుకు వ్యతిరేకంగా ఈ చెట్టు సారం ఉపయోగపడుతుంది.

**-పాత లింగాల గ్రామస్థులు:**

200ఏళ్ల నాటి మహావృక్షం ఏకరం స్థలంలో విస్తరించిందని ప్రభుత్వం దీనిపై చొరవ తీసుకొని ఇతర ప్రాంతాల నుండి ఈ వృక్షాన్ని చూడడానికి వచ్చిన వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, మంచినీటి వసతి ఏర్పాటు చేయాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇలాంటివి ఎక్కడో ఇతర రాష్ట్రాలో ఉంటాయని పేపర్లో, టివిల్లో చూడడమేనని ప్రత్యక్షంగా పాతలింగాల గ్రామంలో చూడవచ్చని వారు అంటున్నారు.